## కంగ్రాట్స్ పల్లవి...

ఉత్తరాఖండ్ లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఏపీ వెయిట్ లిఫ్టర్లు సత్తా చాటుతున్నారు. నిన్న పురుషుల విభాగం 67 కిలోల కేటగిరీలో రాష్ట్రానికి చెందిన కె. నీలం రాజు స్వర్ణ పతకం సాధించగా... నేడు మహిళల విభాగంలో విజయనగరం జిల్లాకు చెందిన ఎస్. పల్లవి గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. కంగ్రాచ్యులేషన్స్ పల్లవి... అని అభినందనలు తెలిపారు.



# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక


## బడ్జెట్ ఎఫెక్ట్...

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు ఫ్లాట్ గా ముగిశాయి. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో ఈ ఉదయం స్వల్ప లాభాల్లో ట్రేడింగ్ ప్రారంభమయింది. ఆ తర్వాత సూచీలు తీవ్ర ఒడిదుడుకులకు గురయ్యాయి. లాభ, నష్టాల మధ్య సూచీలు కదలాడాయి. చివరకు ఫ్లాట్ గా ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 5 పాయింట్ల లాభంతో 77,505 వద్ద ముగిసింది.


సూర్యాపేట | శుక్రవారం | 02-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 350 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్...

- ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్
- ఎనిమిది మంది మావోలు హతం
- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

ఫిబ్రవరి 1,(నిజం చెపుతాం) కొంతకాలంగా మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. కాల్పుల మోతతో అటవీప్రాంతం హోరెత్తింది. బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఎన్ కౌంటర్ లో ఎనిమిది మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని పోలీసు అధికారులు ప్రకటించారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో గాలింపు చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం.


## సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం రికార్డు కూడా నిర్మలా సీతారామన్‌దే



- నిర్మలా సీతారామన్ రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగమిదే...
- 75 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- 2024లో ఎన్నికలకు ముందు 56 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- 8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళగా రికార్డు

2

## ఒక్క ఛాన్స్ ఇస్తే.. ఢిల్లీని అత్యుత్తమ రాజధానిగా మారుస్తాం



కేంద్ర హోంమంత్రి అమిత్ షా

- మద్యం మాఫియా నుంచి విముక్తి చేయాలి

**ఈసారి మోదీకి ఒక ఛాన్స్ ఇవ్వండి**

- ఈ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు ఆ పార్టీని చీపురుతో ఊడ్చేసి తరుముతారు
- ఆ పార్టీ పాలన నుంచి ఢిల్లీని విముక్తి చేయాల్సిన సమయం వచ్చింది
- జాయితీ లేని వ్యక్తుల్ని తరిమికొట్టాలి
- ఉత్తమ రాజధాని నగరంగా ఢిల్లీని తీర్చిదిద్దుతాం

2

## జనవరిలో రికార్డ్ స్థాయిలో జీఎస్టీ వసూళ్లు..

- ఏడాది ప్రాతిపదికన 12.3 శాతం పెరిగి రూ.1.96 లక్షల కోట్లుగా నమోదైన వసూళ్లు
- 10.4 శాతం పెరిగిన దేశీయ లావాదేవీల వసూళ్లు
- దిగుమతి వస్తువులపై విధించిన పన్ను ద్వారా 19.8 శాతం పెరిగిన వసూళ్లు

2






## కేంద్ర బడ్జెట్లో ... తెలంగాణకు అన్యాయం

**తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసింది**

- కేంద్రం ఇచ్చిన నిధుల వ్యత్యాసంపై చర్చ
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తాం
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే పెద్ద పీట వేశారు

- ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయి
- తెలంగాణపై కేంద్రం చిన్నచూపు
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు

2


హైదరాబాద్,ఫిబ్రవరి 1,(నిజం చెపుతాం) కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి వచ్చిన కేటాయింపులపై మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.

## తెలంగాణపై బీజేపీకి చిత్తశుద్ధి లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత...

- బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసింది
- కాంగ్రెస్ తన అసమర్థతను చాటుకుందని విమర్శ
- సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు

2



## కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఎద్దేవా

- బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్లుగా బడ్జెట్ ఉందంటూ వ్యాఖ్య
- ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉందని విమర్శ
- ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ

2




## బడ్జెట్ బాగుంది... అందరూ ప్రశంసిస్తున్నారు...

- బడ్జెట్ ప్రసంగం అనంతరం నిర్మలతో మాట్లాడిన ప్రధాని మోదీ
- ప్రధాని హృదయంలో మధ్యతరగతి ప్రజలకు చోటు ఉంటుందన్న అమిత్ షా
- పన్ను ప్రయోజన లబ్ధిదారులకు అమిత్ షా అభినందనలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1,(నిజం చెపుతాం) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అద్భుతంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో బడ్జెట్ ప్రసంగం అనంతరం నిర్మల సీతారామన్‌తో ప్రధానమంత్రి మోదీ ఈ మేరకు మాట్లాడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ బడ్జెట్‌పై దాదాపు అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారని నిర్మలా సీతారామన్‌ను మోదీ అభినందించారు. బడ్జెట్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హృదయంలో మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ స్థానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరానికి రూ. 12 లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేకుండా కేంద్ర బడ్జెట్‌లో వెసులుబాటు కల్పించిన విషయాన్ని అమిత్ షా గుర్తు చేశారు. ప్రతిపాదిత పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రయోజనం పొందిన లబ్ధిదారులందరికీ అమిత్ షా అభినందనలు తెలియజేశారు.

## తిరుమల శ్రీవారి ఆలయంపై మరోసారి చక్కర్లు కొట్టిన విమానం



- తరచుగా శ్రీవారి ఆలయం పైనుంచి వెళుతున్న విమానాలు
- శనివారం కూడా ఆలయ గోపురం పైనుంచి వెళ్లిన విమానం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు

తిరుమల,ఫిబ్రవరి 1,(నిజం చెపుతాం) కలియుగ దైవంగా హిందువులు భక్తిశ్రద్ధలతో కొలుచుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంపై విమానాలు చక్కర్లు కొడుతున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఈరోజు కూడా ఒక విమానం ఆలయ గోపురంపై నుంచి వెళ్లింది. ఈ ఘటనపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆగమశాస్త్రం ప్రకారం ఆలయం పైనుంచి రాకపోకలు నిషిద్ధం. ఆలయంపై రాకపోకలు సాగిస్తే ఆపదలు సంభవిస్తాయని ఆగమ పండితులు చెపుతున్నారు

## కేసీఆర్ అంటే హిస్టరీ... రేవంత్ రెడ్డి అంటే లాటరీ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



- కేసీఆర్ కొడితే ఎలా ఉంటుందో నీ మాజీ గురువును, నీ ప్రస్తుత గురువు తల్లిని అడుగు
- కేసీఆర్ కొట్టిన దెబ్బ తిన్న వారిని అడగాలి
- రేవంత్ కమీషన్ లేకుండా పాలన చేయాలి

హైదరాబాద్,ఫిబ్రవరి 1,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, "కేసీఆర్ కొడితే ఎలా ఉంటుందో నీ మాజీ గురువును అడుగు, నీ ప్రస్తుత గురువు రాహుల్ గాంధీ తల్లిని అడుగు" అన్నారు. వారి మెడలు వంచి తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. కేసీఆర్ కొట్టిన దెబ్బ తిన్నవారిని అడిగితే ఎలా ఉంటుందో చెబుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కర్ర లేకుండా నిలబడతారని, కానీ రేవంత్ రెడ్డి మొదట కమీషన్ లేకుండా పాలించాలని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో రేవంత్ రెడ్డికి పోలిక ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ అంటే హిస్టరీ... రేవంత్ రెడ్డి అంటే లాటరీ అని చురక అంటించారు. టిక్కెట్ లేకుండానే లాటరీ గెలిచిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. తప్పిదారి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పైసా తీసుకురాని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జాతీయస్థాయిలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోయారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెరో ఎనిమిది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా అన్నారు. ఇతర రాష్ట్రాలకు నిధుల వరద పారిందన్నారు. బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం కుదుర్చుకున్నందునే బడ్జెట్‌లో రెండోసారి కూడా చిల్లిగవ్వ రాలేదన్నారు. జాతీయ పార్టీలను గెలిపిస్తే నిండా ముంచారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి 30 సార్లు ఢిల్లీ వెళ్లింది నిధులు తెచ్చేందుకు కాదని తేలిపోయిందన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**మొదటిపేజీ తరువాయి..**
శనివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్లో వారితో సుదీర్ఘంగా చర్చించారు.రాష్ట్రం పంపిన విజ్ఞప్తులు, కేంద్రం ఇచ్చిన నిధుల వ్యత్యాసంపై చర్చించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్నారు. సీఎం రేవంత్ ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే పెద్ద పీట వేశారన్నారు. మిగిలిన రాష్ట్రాలను పూర్తిగా విస్మరించారన్నారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ చెప్పారు. అడిగిందేదీ ఇవ్వలేదు మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం ఉన్నప్పటికీ ఆ మేరకు కూడా నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ. 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని తెలిపారు.గతంలో కంటే ఇది 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారన్నారు మంత్రి శ్రీధర్ బాబు. బీజేపీకి 8 ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారని చెప్పారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ. 17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదని శ్రీధర్ బాబు కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భడ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా. బడ్జెట్లో కేటాయింపులు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఒక్క ఛాన్స్ ఇస్తే.. దిల్లీని అత్యుత్తమ రాజధానిగా మారుస్తాం

**మొదటిపేజీ తరువాయి..**
ఈ ఎన్నికల్లో దిల్లీ ప్రజలు ఆ పార్టీని చీపురుతో ఊడ్చేసి తరుముతారని జోస్యంచెప్పారు. శనివారం ఆయన ముస్తాఫాబాద్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. “ఆప్ పదేళ్లుగా అధికారంలో ఉంది. ఇప్పుడు ఆ పార్టీ పాలన నుంచి దిల్లీని విముక్తి చేయాల్సిన సమయం వచ్చింది. మద్యం మాఫియా నుంచి విముక్తి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నిజాయితీ లేని వ్యక్తుల్ని తరిమికొట్టాల్సిన సమయమిది. ఈసారి మోదీకి ఒక ఛాన్స్ ఇవ్వండి. ఈ ఐదేళ్లలో ప్రపంచంలోనే ఉత్తమ రాజధాని నగరంగా దిల్లీని తీర్చిదిద్దుతాం” అన్నారు.దిల్లీలో 3జీ (మోసపూరిత ప్రభుత్వం, చౌరబాటుదారులకు ఆశ్రయం కల్పించే ప్రభుత్వం, అవినీతి ప్రభుత్వం) నడుస్తోంది. యమునా నదిలో నీటిని హరియాణా ప్రభుత్వం విషతుల్యం చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ జీ.. హరియాణా ప్రభుత్వం విషం కలపలేదు..దిల్లీలో 3జీ (మోసపూరిత ప్రభుత్వం, చౌరబాటుదారులకు ఆశ్రయం కల్పించే ప్రభుత్వం, అవినీతి ప్రభుత్వం) నడుస్తోంది. యమునా నదిలో నీటిని హరియాణా ప్రభుత్వం విషతుల్యం చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజీవాల్ జీ.. హరియాణా ప్రభుత్వం విషం కలపలేదు. మీరే కాలుష్యాన్ని వ్యాప్తి చేసి యమునను విషపూరితం చేశారు. ఆ నదిని శుభ్రం చేస్తామని, ఛట్ పూజను ఘనంగా నిర్వహిస్తామని, యమునా నదిలో స్నానం చేస్తానని గతంలో చెప్పారు. కానీ, నేటికీ అలా జరగలేదు. దిల్లీ ప్రజల డబ్బుతో రూ. కోట్ల విలువ చేసే ఇల్లు నిర్మించుకోవడమే కాదు. రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారం దిల్లీని డంపింగ్ యార్డులా మార్చేశారు. వర్షాలు వస్తే దిల్లీ ఓ మురికినీటి సరస్సుగా మారుతోంది. దీంతో వ్యాధులు ప్రబలుతున్నాయి అని దుయ్యబట్టారు.

## జనవరిలో రికార్డ్ స్థాయిలో జీఎస్టీ వసూళ్లు..

జనవరిలో జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, జీఎస్టీ వసూళ్లు వార్షిక ప్రాతిపదికన 12.3 శాతం వృద్ధితో రూ. 1.96 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోవడంతో జనవరిలో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.దేశీయ లావాదేవీల ద్వారా సేకరించిన జీఎస్టీ 10.4 శాతం పెరిగి రూ. 1.47 లక్షల కోట్లకు చేరుకుంది. దిగుమతులపై విధించిన పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం 19.8 శాతం పెరిగి రూ. 48,382 కోట్లుగా నమోదైంది.2024 ఏప్రిల్లో జీఎస్టీ వసూళ్లు రూ. 2.10 లక్షల కోట్లుగా నమోదైన తర్వాత రెండో అత్యధిక వసూళ్లు నమోదైన నెలల్లో ఈ జనవరి రెండో స్థానంలో నిలిచింది.జనవరిలో జీఎస్టీ వసూళ్లు రూ. 1,95,506 కోట్లు కాగా, రీఫండ్స్ కింద రూ. 23,853 కోట్లు విడుదల చేశారు. రీఫండ్స్ అనంతరం సవరించిన జీఎస్టీ వసూళ్లు రూ. 1.72 లక్షల కోట్లుగా ఉన్నాయి. డిసెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.77 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

## కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఎద్దేవా

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్–2025పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా ఈ బడ్జెట్ “బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది” అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ఉందంటూ ట్వీట్ చేశారు. “బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొంది. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ, ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తోంది” అని రాహుల్ గాంధీ విమర్శించారు. మరోవైపు ప్రధాని మోదీ బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దీన్ని దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా పేర్కొన్నారు.

# నిర్మలా సీతారామన్ రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగమిదే...

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈరోజు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. నిర్మలా సీతారామన్ ఈసారి కేవలం 75 నిమిషాల బడ్జెట్ ప్రసంగం మాత్రమే చేశారు. గతంలో సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగాలు చేసిన వారి జాబితాలో నిర్మలా సీతారామన్ కూడా ఉన్నారు. కానీ ఈసారి ఒక గంటా 15 నిమిషాలు మాత్రమే బడ్జెట్ ప్రసంగం చేశారు.నిర్మలా సీతారామన్‌కు ఇది రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగం. ఇంతకుముందు, 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో 56 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేశారు.ఇక, నేటి బడ్జెట్ ప్రసంగం ద్వారా నిర్మలా సీతారామన్ పలు రికార్డులను సొంతం చేసుకున్నారు. అత్యధికసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా, అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు. 2020లో నిర్మలా సీతారామన్ 2 గంటల 40 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేశారు. బడ్జెట్ చరిత్రలో ఇది సుదీర్ఘ ప్రసంగం.నిర్మలా సీతారామన్ 2019లో 137 నిమిషాలు, 2020లో 160 నిమిషాలు, 2021లో 110 నిమిషాలు, 2022లో 93 నిమిషాలు, 2023లో 87 నిమిషాలు, 2024 మధ్యంతర బడ్జెట్ సందర్భంగా 56 నిమిషాలు, 2024 పూర్తిస్థాయి బడ్జెట్ సందర్భంగా 85 నిమిషాలు, ప్రస్తుత 2025 బడ్జెట్ సందర్భంగా 75 నిమిషాల పాటు ప్రసంగం చేశారు.

# తెలంగాణపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని తేలిపోయింది: కవిత

**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని మరోసారి స్పష్టమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆమె స్పందిస్తూ, తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు రాష్ట్రం నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలు ఉన్నప్పటికీ, రాష్ట్రానికి సాధించింది మాత్రం ఏమీ లేదని అన్నారు. తెలంగాణకు నిధులు తీసుకురావడంలో కాంగ్రెస్ తన అసమర్థతను చాటుకుందని ఆమె మండిపడ్డారు.తెలంగాణకు సంబంధించి ఒక్క అంశానికి కూడా బడ్జెట్‌లో కేటాయింపులు జరపలేదని కవిత విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదని, సమ్మక్క – సారక్క జాతరకు జాతీయ హోదా కల్పించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 1.50 లక్షల కోట్ల మేర వడ్డీలేని రుణాలు ఇస్తామని కేంద్రం చెప్పిందని, అందులో తెలంగాణకు వచ్చేలా చూడాలని రేవంత్ రెడ్డికి ఆమె సూచించారు.సుదీర్ఘ డిమాండ్ అయిన ఐఐఎం ఏర్పాటుపై కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడం సరికాదని కవిత అన్నారు. ఉపాధి హామీకి నిధులు పెంచలేదని విమర్శించారు. రైతాంగం, మహిళా సాధికారత, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావనే లేదని ఆమె విమర్శించారు. విద్యా రంగానికి కేవలం 2.5 శాతం అరకొర నిధులు కేటాయించారని అన్నారు. విద్యా రంగానికి కనీసం ఆరు శాతం నిధులు కేటాయించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారుపసుపు బోర్డును ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న బీజేపీ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు తరహాలోనే పని చేసే స్పైసెస్ బోర్డు, టీ బోర్డు, కాఫీ బోర్డు, రబ్బర్ బోర్డులకు నిధులు కేటాయించిన కేంద్రం, పసుపు బోర్డుకు మాత్రం పైసా కేటాయించలేదని అన్నారు. పసుపు బోర్డుకు నిధులు కేటాయించకపోవడం ద్వారా నిజామాబాద్ రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తోందని కవిత మండిపడ్డారు.

# కుర్రా చైతన్య విష్ణును సన్మానించిన కేటీఆర్...

మిర్యాలగూడ ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం న్యూస్)హైదరాబాద్, తెలంగాణ భవన్‌లో బారాస పార్టీ కేంద్ర కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్‌లు, వైస్ ఛైర్మన్‌లు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ శాఖ మంత్రి, బారాస రాష్ట్ర పర్యవేక్షకుడు కేటీఆర్ హాజరై ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా పని చేసిన దివంగత కుర్రా విష్ణు తరపున వారి సతీమణి కుర్రా చైతన్య విష్ణుకు జ్ఞాపికను అందజేసి, శాలువాతో సన్మానించారు. జిల్లా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డితో కలిసి కేటీఆర్ ఈ గౌరవాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ప్రసంగించిన వారు గత ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో మిర్యాలగూడ మున్సిపాలిటీ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిందని, తాము కూడా ఇందులో భాగస్వాములవ్వడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో బారాస ప్రభుత్వమే ఏర్పడనుందని, అందరూ సమిష్టిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరింత మంచి జరుగుతుందని, ప్రతి కార్యకర్త భవిష్యత్తు భద్రంగా ఉంటుందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.



# లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో క్రీడా సంబరాలు – విజేతలకు ఘన సత్కారం

మిర్యాలగూడ ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం న్యూస్)స్థానిక హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో గత మూడు రోజులుగా ఉల్లాసంగా నిర్వహించిన క్రీడా సంబరాలు ఈరోజుతో ముగిశాయి. విద్యార్థులకు చదువుల ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం జనవరిలో మూడు రోజుల పాటు క్రీడా ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో, నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథులుగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. వీరాస్వామి, షీ టీం ఇన్‌స్పెక్టర్ కె. నరేష్ పాల్గొని విజేతలను మరియు నిర్వాహకులను అభినందించారు. అతిథులను పూల బొకే లతో ఆహ్వానించారు. క్రీడలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని వారు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.స్కూల్ ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ మాట్లాడుతూ విద్యలో మాత్రమే కాకుండా క్రీడల్లో కూడా పిల్లలు రాణించేందుకు ప్రతిరోజూ ఆటలను









ప్రోత్సహించడం, ప్రతి సంవత్సరం క్రీడా సంబరాలను ఉత్సవంలా నిర్వహించడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి మరింత చురుకుగా తయారవుతారన్నారు. ఆలోచన శక్తి పెరిగి చదువులో కూడా మెరుగైన ప్రదర్శన కనబరుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ జిన్సి జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్ టి. ఎం., ఐఐటి ఇన్‌చార్జి వై. ప్రసాద్, ప్రైమరీ ఇన్‌చార్జి రాధిక, శారీరక ఉపాధ్యాయులు శివ శంకర్, నీలం రమేష్, ఇతర టీచర్లు పాల్గొన్నారు.క్రీడా పోటీలలో బాల్ బ్యాలెన్సింగ్, బాంబ్ ఇన్ ద సిటీ, డక్ వాకింగ్, బ్యాక్ వాకింగ్, యాక్టివిటీ గేమ్, రన్నింగ్, ఫ్రాగ్ జంపింగ్, కప్ బ్యాలెన్సింగ్, సీడ్ గేమ్, బాటిల్ గేమ్, స్కిప్పింగ్, నిమ్మకాయ–స్పూన్, త్రోబాల్, డస్టర్ గేమ్, కుంటుడు, ఖోఖో, చెస్ లాంటి క్రీడలు నిర్వహించారు.విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ముగిసిన ఈ క్రీడా సంబరాలు, వారికి ఆనందాన్ని అందించడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పాల్గొనేలా ప్రేరేపించాయి.

# ఫిబ్రవరి 2న ఓరుగలు బీసీ పోరుబాట విజయవంతం చేయాలి

**- తమ్మడ బోయిన అర్జున్ పిలుపు**
మిర్యాలగూడ ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం న్యూస్)వరంగల్ పట్టణంలో ఫిబ్రవరి 2న జరుగనున్న బీసీ పోరుబాటకు బీసీ బిడ్డలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని మిర్యాలగూడలో తమ్మడ బోయిన అర్జున్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని పూలే బీసీ భవనంలో ఆయన ఆధ్వర్యంలో ‘బీసీ రాజకీయ యుద్ధభేరి %–% పోరుబాట’ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ, బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకకు నెట్టివేశారని, వారి హక్కుల కోసం బీసీ అట్రాసిటీ చట్టం, భూ పంపిణీ, స్థానిక ఎన్నికల్లో 42% రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఫిబ్రవరి 2 నుంచి వరంగల్ నుండి ఈ పోరుబాట ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోల సైదులు, దాసరాజు జయరాజు, బంటు లక్ష్మీనారాయణ, లింగంపల్లి చిరంజీవి, బంటు సైదులు, కోల వెంకన్న, బంటు వెంకన్న, నక్క బిక్షం, బంటు చిన్నకట్ల లక్షణ్ బాబు, నక్క వెంకన్న, నక్క శంకర్, బంటు పృద్వి, నక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# మిర్యాలగూడ 1వ,పట్టణ బిజెపి అధ్యక్షుడిగా నియామకమైన బంటు గిరి...

**-బంటు దుర్గయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం...**

మిర్యాలగూడ ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం న్యూస్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ బిజెపి ఒకటవ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన బంటుగిరి సందర్భంగా ముదిరాజు బంధువులు మరియు బిసి సంఘం నాయకులు మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో ఘనంగా వారికి కాలువాలతో సన్మానించి పూలదండలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కోల సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ బీసీలంతా రాజ్యాధికార దిశగా పయనించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.అలాగే మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోల సైదులు, బంటు లక్ష్మీనారాయణ,లింగంపల్లి చిరంజీవి,బంటు సైదులు,కోల వెంకన్న,బంటు వెంకన్న,దాసరాజ్ జయరాజ్,నక్క బిక్షం,బంటు చిన్న కట్ల లక్షణ్ బాబు,నక్క వెంకన్న,నక్క శంకర్,బంటు పృద్వి,నక్క వెంకన్నతో పాటుగా తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మార్కండేశ్వర దేవస్థానం జాతర ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి1,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురంలో శ్రీ మార్కండేశ్వర దేవస్థానం 26వ వార్షికోత్సవ జాతర ఆదివారం నుండి బుధవారం వరకు నిర్వహిస్తున్నారు. ఈ జాతరలో భాగంగా నాంపల్లి మహేష్ విమల దంపతులచే అన్నదాన కార్యక్రమం,రాత్రి భావనా ఋషి బద్రావతి దేవి ల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు.మరుసటి రోజు రథోత్సవం ఉంటుంది.కావున మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాల్సిందిగా మార్కండేయ దేవస్థానం అధ్యక్షులు సూరపల్లి కుచేలు,ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య,మిరియాల రాజరత్నం, కార్యదర్శి గుర్రం వెంకటేశం,కోశాధికారి ఏలె నరసింహ్మ,సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్,కమిటీ సభ్యులు కోరారు.




## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు క్రీడా మైదానం పరిశీలన

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 1,(నిజం చెపుతాం): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో క్రీడా మైదానం కొరకు స్థానిక ఎమ్మార్వో,రెవిన్యూ డిపార్ట్మెంట్ అధికారులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,గంనిగంటి రాజు,యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం జరుగుతుందనేది ఒక కట్టు కథ మాత్రమే

మిర్యాలగూడ ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం న్యూస్)కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం జరుగుతు%శీ%దనేది ఒక కట్టు కథ మాత్రమేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్,మెదక్ నిజామాబాద్,అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒక అగ్రకులానికి చెందినటువంటి వ్యక్తిని నియమించడమే దీనికి నిదర్శనమన్నారు.మేము బీసీ సంక్షేమ సంఘం తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎంతోమంది బడుగు బలహీన వర్గాల వారు కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తే వాళ్ళని కాదని కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి కేటాయించడం కాంగ్రెస్ పార్టీలో కేవలం ఒకే కులానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని లింగంగౌడ్ బీసీ మేధావులకు సూచించారు.



## చలమల్ల కృష్ణా రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదానం



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి1,(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని దామెర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బనగోని వంశీ యాదవ్ రక్తదానం చేశారు.ఈ నేపథ్యంలో పలువురు నాయకులు వంశీ యాదవ్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్**

మిర్యాలగూడ ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ సహకారంతో జనయేత్రి ఫౌండేషన్ ప్రతి నెలా క్రమం తప్పకుండా మొదటి తారీఖున ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తోంది. ఇందులో మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ పరీక్షలతో పాటు ప్రముఖ వైద్యులచే విలువైన వైద్య సలహాలు అందజేస్తున్నామని, పట్టణ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ వైద్యులు డాక్టర్ జాడీ రాజు మాట్లాడుతూ, "జీవన ప్రమాణాలను మెరుగైన ఆహారపు అలవాట్ల ద్వారా మెరుగుపరచుకోవాలి. మనం గడిపే యాంత్రిక జీవనంలో శారీరక శ్రమకూడా చాలా అవసరం. ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు" అని సూచించారు.డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ, "ప్రతి నెలా మొదటి తారీఖున మిర్యాలగూడలోని ప్రముఖ వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు, సలహాలు అందిస్తున్నాం. ప్రజలు దీన్ని వినియోగించుకోవాలి" అని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ జాడీ రాజు మాట్లాడుతూ, "ప్రతినిత్యం ఒక గంట సేపు వ్యాయామం చేయాలి. ఆహారాన్ని మితంగా తీసుకోవాలి. ఈ మార్పులు



జీవన ప్రమాణాన్ని పెంచడానికి సహాయపడతాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులుడాక్టర్ బాలాజీఅను మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ తులసీరాంఏరియా ఆసుపత్రి మెడికల్ అధికారి డాక్టర్ నాగు నాయక్స్వాజిత దంత వైద్యశాల నిర్వాహకుడు డాక్టర్ వికాస్ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి నిర్వాహకుడు డాక్టర్ అనంత నాగ్డాక్టర్ ప్రియాంకప్రాణ ఆసుపత్రి నిర్వాహకులు, టిబి విభాగానికి చెందిన సైదిరెడ్డి వెంకన్నల్యాబ్ టెక్నీషియన్లురమణారెడ్డి, యాదగిరి, కృష్ణ, వెంకన్నప్రభుత్వ



జూనియర్ కాలేజీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులుఅధ్యక్షులు గూడపూరి లక్ష్మణ్ఉపాధ్యక్షులు వంగాల సతీష్ రెడ్డి, దోమకొండ సుధాకర్ ప్రధాన కార్యదర్శి కన్నబోయిన వెంకటేశ్వర్లు కృష్ణారెడ్డి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, కోడి రెక్క మల్లయ్య, జంజరాల ఇదయ్య, పరంగి సైదులు, ఆదిరెడ్డి, జానకిరామ్ రెడ్డి, రాజేశ్వరి, నూకల వేణుగోపాల్ రెడ్డిఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పుట్టపాకలో పద్మశాలి కుల బంధువుల సర్వసభ్య సమావేశం

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి1, (నిజంచెపుతాం): నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక లో పద్మశాలి కుల భాంధవుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.గ్రామంలోని పద్మశాలి కుల సంఘం కమిటీ కాలపరిమితి ముగిసినందున,పద్మశాలి కులస్తుల సూచన మేరకు,నూతన కమిటీ ఎన్నుకోవాల్సిన అవసరం ఉన్నది. ఇందుకుగాను యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామ మాజీ సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామల భాస్కర్,కార్యదర్శి గజం సత్యనారాయణ,రాష్ట్ర మహిళా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామల విజయలక్ష్మి,జిల్లా మహిళా విభాగం పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం పుష్పలత ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ యొక్క సమావేశంలో పుట్టపాక గ్రామంలో చేనేత వ్యవస్థను ఒకరినొకరు కావాలని కి ఫిర్యాదులు చేస్తూ సంక్షేమ పథకాలు రాకుండా చేస్తున్నారని, వచ్చినవారు తమ తమ అభిప్రాయాలను వెల్లడించడం జరిగింది.పద్మశాలి కుల బాంధవులు చెప్పిన ప్రతి అంశాన్ని పరిగణలోనికి తీసుకొని,పుట్టపాక గ్రామానికి పూర్తిగా అన్ని విధాల సహకారం అందిస్తామని జిల్లా అధ్యక్షులు తెలియజేశారు.హాజరైన పద్మశాలి కుల బాంధవులు అందరి ఏకాభిప్రాయం ప్రకారం,గజం గోవర్ధన్ సూచన మేరకు పుట్టపాకలో పద్మశాలి కుల సంఘాలు రెండు ఉండవద్దని ఒకటే పద్మశాలి కుల సంఘం ఉండాలని ఉద్దేశంతో,తిరిగి తేది.9/2/2025 ఆదివారం రోజున ఉదయం 10.గంటలకు పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ వద్ద పద్మశాలి కుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి,నూతన కమిటీని ఎన్నుకొనుటకు నిర్ణయించడమైనది.ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 600 మంది రైతులకు లబ్ధి చేకూరే పైప్ లైను పనులకు గ్రీన్ సిగ్నల్

**- అధికారులతో మాట్లాడి రైతుల సమస్యకు వెంటనే పరిష్కారం**

చౌటుప్పల్ ,ఫిబ్రవరి 1(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామ రెవెన్యూ పరిధిలో 600 మంది రైతులకు చెందిన సుమారు 3000 ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసే దిశగా కృషి చేస్తానని లక్కారం గ్రామ ప్రజలకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాదులోని తన నివాసంలో కలిసిన లక్కారం గ్రామ రైతులకు పిల్లాయపల్లి కాలువ నుండి పైపులైను ఏర్పాటు చేసి లక్కారం గ్రామ శివారులోని లొద్దికుంటను నింపుతామని హామీ ఇచ్చారు..వెంటనే



నీటిపారుదల అధికారులతో మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు.పిలాయి పల్లి కాల్వ నుండి పైప్ లైన్ ద్వారా నీటి లిఫ్టు చేసి లొద్దికుంటను నింపడం వల్ల మూడు గ్రామాల రైతుల బీడు భూములు సాగు చేసుకునే వెసులుబాటుతో పాటు ఈ కుంట నిలవడం వల్ల కట్టు కాలువ ద్వారా లక్కారం చెరువులోకి కూడా నీటిని మళ్ళించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ పనులను వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాసర్ల శ్రీనివాసరెడ్డి, లక్కారం గ్రామ రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండను నూతనంగా ఎంపీటీసీ ఏర్పాటు చేయాలి

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి**

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి1,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని వెంకంబావి తండా,తుంబావి తండా, కడిలబావి తండా,రాచకొండ తాండలను కలుపుకొని నూతనంగా రాచకొండ ఎంపీటీసీ ని ఏర్పాటు చేయాలనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని సంబంధిత గ్రామాల గిరిజన నాయకులు కలిసి వినతి పత్రం చేశారు.ప్రస్తుతం గుడిమల్కాపురం ఎంపీటీసీ పరిధిలో గుడిమల్కాపురం, కోతులాపురం,మహమ్మదాబాద్,వెంకంభావితండా,తుంబావి తండా,కదిలాబావి తండా,రాచకొండ తండా,ఐదొనల్ తండా లు దాదాపు 35 కిలోమీటర్లు విస్తీర్ణం కల్గి ఉండటం చేత ఇబ్బందులు కల్గుతున్నాయని ఆయా గ్రామాల నాయకులు తెలియజశారు.గుడిమల్కాపురం ఎంపీటీసి పరిధిలో మొత్తం 4000 లకు పైగా ఓటర్లు ఉండగా అందులో వెంకంబావి తండా,తుంబావి తండా,కదిలాబావి తండా,రాచకొండ తండా,దొనల్ తండా లలో 2000 ఓట్లు ఉన్నందున రాచకొండ పేరున నూతనంగా ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలనీ కోరారు.అదేవిదంగా నారాయణపురం మండలకేంద్రంలో కూడా మరో ఎంపీటీసీ స్థానాన్ని,పుట్టపాక గ్రామంలో కూడా మరో ఎంపీటీసీ స్థానాన్ని పెంచాలని పలువురు నాయకులు సూచించారు.ఈ విషయాన్ని పరిశీలన చేయాలనీ మండలం అభిరుద్ధి అధికారులకు,జిల్లా అధికారులకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారని నాయకులు తెలిపారు. వచ్చే ఎన్నికల నాయకులు కోరుతున్నానట్లుగా ఆయా నూతన ఎంపీటీసీ స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని నాయకులు ఆశభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రములో జిల్లా,నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బుజ్జి నాయక, డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డీసీసీ కార్యదర్శులు కరెంటోతూ బిక్షపతి నాయక్,ఏపూరి సతీష్,మండలం అధ్యక్షులు శ్రీను నాయక్,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పనుగోతు బాలు నాయక్,మల్లేపల్లి ప్రముఖ రెడ్డి,మన్నే నర్సిరెడ్డి,ధనంజయ్



గౌడ్,విరమళ్ళ వెంకటేష్,కురిమిద్దె గోపాల్,కత్తుల లక్ష్మయ్య,సభవత్ గోవర్ధన్ నాయక్, సాగర్ నాయక్ శ్రీను నాయక్,రవి నాయక్,ఎస్టి సెల్ అధ్యక్షులు కారంతోతూ రమేష్ నాయక్,జరుపుల జగన్ నాయక్,పాల్గొన్నారు.

## నేడు వరంగల్ బీసీ గర్జన సభను జయప్రదం చేయండి

**- చిన్నాబత్తిని బాలరాజు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01(నిజం చెపుతాం)ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో వరంగల్ లో ఈ నెల ఫిబ్రవరి 2న జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ గర్జన మహాసభను జయప్రదం చేయాలని తొగట సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నాబత్తిని బాలరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రానున్న రోజులలో తొగట సంఘమునకు ఈ భారీ బహిరంగ సభ ఒక మంచి అవకాశం కల్పిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మనకంటూ ఒక స్థానం ఏర్పడుతుందని,అన్ని రాజకీయ పార్టీలు మనని గుర్తిస్తాయని,అప్పుడే ప్రభుత్వ ద్వారా




మనకు రావాల్సిన హక్కులు విధులను సంపాదించుకోవచ్చు అని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామము నుండి తొగుట కులస్తులు విధిగా హాజరుకావాలని కోరారు.

## చల్లూరులో ఘనంగా భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

రాజపేట,ఫిబ్రవరి1(నిజంచెపుతాం) రాజపేట మండలం చల్లూరు గ్రామంలో శనివారం భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకిలో అలంకరణ చేసి భజనలు చేస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్,పద్మశాలి కుల పెద్దలు సామల రాజయ్య, పెంట లక్ష్మినర్సయ్య,మాజీ సర్పంచులు గణపురం మార్కండేయ,మహేశ్వరం మల్లేశం,గణపురం



రాములు,సత్యనారాయణ,శ్రీకాంత్,సిద్దులు,సుధాకర్,ఆంజనేయులు,లాలయ్య,శ్రీహరి,శ్రీను,సావంల.సిద్దులు,మహేందర్,ఈశ్వరయ్య,సుధాకర్,చంద్రమౌళి,రామనాదం,భావనందం,నాగభూషణం,బాబు,భాస్కర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి..



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :ఫిబ్రవరి 01(నిజం చెపుతాం)సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ...జీవన ఉపాధి కోసం దేశసంచారం చేస్తున్న సంచార జాతులకు రేషన్ కార్డులతో సంబంధం లేకుండా కేవలం కుల ధ్రువీకరణ పత్రమును ఆధారంగా చేసుకొని వాటిని పరిగణలోకి తీసుకొని ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికి 11 నెలలు అయినప్పటికీ సంచార జాతులకు ఇచ్చిన హామీని అమలు చేయలేదని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో గుర్తింపు లేని కులాలుగా రాజకీయంగా ప్రవేశం చేయని కులాలుగా కేవలం సంచార జాతుల కులం వారు మాత్రమే ఉన్నారని తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులకు తెలియజేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా సామాజికంగా,విద్యా, వైద్యం,ఉపాధి ఉద్యోగ,ఆరోగ్య అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న సంచార జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా రాజకీయంగా వెనుకబడి ఉన్న సంచారజాతులకు వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జడ్పీటిసి ఎన్నికల్లో స్థానిక సహకార ఎన్నికల్లో ఎటువంటి రుజువు లేకుండా పోటీ చేసే అవకాశం కల్పించాలని అలాగే విద్యా ఉద్యోగంలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అర్హులైన వారి అందరికీ ఇంటి నివేషణ స్థలాల పట్టాలు మంజూరు చేస్తాం

## - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01(నిజం చెపుతాం)ఈనెల 5వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అర్హులైన 4000 మందికి ఇంటి నివేషణ స్థలాలు భువనగిరి పట్టణ,మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇవ్వాలని పట్టణ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం క్యాంపు కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించాలన్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములుతో ఫోన్లో మాట్లాడిన తదుపరి డిమాండ్లు పరిష్కారం చేసే వైపు పార్టీ కార్యాలయానికి రావాలని ఆహ్వానించారు. పార్టీ కార్యాలయంలోనే చర్చించి పరిష్కరించే వైపు ప్రయాణం చేయాలని శనివారం రోజు సిపిఐ పార్టీ కార్యాలయానికి మధ్యాహ్న సమయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.అక్కడ ఎమ్మెల్యేని అభినందిస్తూ...సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని కామ్రేడ్ చింతల పెంటయ్య అధ్యక్షతన సమావేశం ప్రారంభించడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుఏ శాల అశోక్ సమావేశాన్ని ప్రారంభిస్తూ...భువనగిరి పట్టణం మరియు మండలంలో ఉన్న 4000 మంది అర్హులైన వారు ఉన్నారని హన్మాపురం,హుస్సేనాబాద్, మాస్ కుంట చుట్టూ ప్రభుత్వ భూములు సరిపడా ఉన్నాయని ప్రభుత్వ నిధులతో భూములను కొనాల్సిన అవసరం లేదని సాఫీగా నిరుపేదలకు పట్టాలు ఇవ్వడానికి అనువుగా ఉన్నాయని ఎలాంటి అభ్యంతరాలు లేవని గత సంవత్సరం నుండి ఆందోళన నిర్వహిస్తున్న స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ...భువనగిరి పట్టణంలోని 35 వార్డులలో అభివృద్ధి కోసం సరిపడా నిధులు తీసుకురావాలని పట్టణంలో టౌన్ హాలు నిర్మాణం చేయించాలని ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు రావి నారాయణ రెడ్డి విగ్రహానికి స్థలం కేటాయించి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. చర్చించిన పిదప కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు మాట్లాడుతూ...పార్టీ నాయకులతో చర్చించిన తదుపరి ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ పాత్ర వహించి నిజాం ప్రభుత్వాన్ని కూలదోసిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్రంలో పూర్తి సహకారం అందజేసిందని ఆ కారణంగానే అధికారంలోకి వచ్చినామని అన్నారు. 4000 మందికి మార్చిలో ఇంటి నివేషణ స్థలాలు ఇప్పించే దానికోసం తప్పక కృషి చేస్తానని హాజరైన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మరిపెల్లి రాములు,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య,పార్టీ కౌన్సిల్ సభ్యులు చొప్పరి సత్తయ్య,బద్దం వెంకటరెడ్డి,ఎస్.కే అమీర్,కూరాకుల అబ్బులు,నాగపురి యాదగిరి,కోల మంజుల,రేష్మ అస్మా బేగం,జహంగీర్,చిక్క నరసయ్య,ఎండి.బాబా, గుండెబోయిన స్వామి, ఎస్కే షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు కంటి అద్దాల పంపిణి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01(నిజం చెపుతాం)భువనగిరి పట్టణంలో భువనగిరి రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్,అధ్యక్షులు హనీఫ్ మెమన్ సౌజన్యంతో, పట్టణం లోని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల కు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా,అధ్యక్షులు హనీఫ్ మెమన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు సేవ చేయాలనే దృఢ సంకల్పం తో సుమంత్ కంటి ఆసుపత్రి డాక్టర్ కృష్ణ, సహకారం తో 300మంది విద్యార్థుల కు,ఉచిత కంటి వైద్య,పరీక్షలు నిర్వహించి వారి కంటి లోపాన్ని బట్టి కంటి అద్దాలను కూడ ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా పాటశాల ప్రధాన ఉపాధ్యాయులు,రవి కుమార్ మాట్లాడుతు పేద విద్యార్థులకు ఇటువంటి క్యాంపులు పెట్టి ఉచితంగా సేవ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.రోటరీ క్లబ్ వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ గతం లో కూడ ఇదే ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు ఉచితంగా రోటరీ క్లబ్,వారి సహకారం తో సైకిల్ ల ను పంపిణి చేయడం జరిగిందని అన్నారు.యాదాద్రి జిల్లా వ్యాప్తంగా రోటరీ క్లబ్ వారు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మంది నిరుపేదలను ఆర్థికంగా ఆదు కోవడం తో పాటు,ఇతర సేవ కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేసారు.ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి,జిల్లా ల కొండల్ రెడ్డి ఉపేందర్ రావు,కోశాధికారి గుమ్ముల మల్లేశం.బద్దం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యా యులు బాను,సాజిదా, సుజాత,శ్రవణ్ కుమార్, సైదులు రెడ్డి,అఫ్షాన్ జబీన్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు షిఫ, నూరిన్,ఉపాధ్యాయులు కలిసి ఉచితంగా,కంటి శిబిరం నిర్వహించినందుకు రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై మహా ధర్నా ర్యాలీ విజయవంతం

## - మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 01(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఆర్.టి.ఎఫ్ ఫీజు బకాయిల గురించి 400 మంది మేనేజ్మెంట్ సభ్యులతో ధర్నా చౌక్ లో ధర్నా మరియు మహా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసినారు.గత 16 నెలలుగా ప్రభుత్వము ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడం వలన కళాశాలలను నడపడం భారంగా మారింది. సిబ్బందికి జీతాలు చెల్లించ లేక,భవనాలకు అద్దెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నాం అంటూ చాలా సార్లు మా ఆవేదనను ప్రజా ప్రభుత్వము లోని నాయకులందరినీ కలిసి విన్నవించాము. చివరగా ఉపముఖ్యమంత్రి డిసెంబర్ నెలలో 20 వ తేదీ నాడు డిగ్రీ పిజి కళాశాలకు బకాయి ఫీజులను చెల్లిస్తామని మాకు పూర్తి హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు ప్రభుత్వం 5% మొత్తాన్ని కూడా చెల్లించక పోవడం వలన మాలో ఆందోళన తీవ్రతరమైంది. సిబ్బంది నుండి భవన యజమానుల నుండి అప్పు ఇచ్చిన వారి నుండి తీవ్ర ఒత్తిడి పెరిగింది.కావున ఫీజు బకాయిలు వెంబడే చెల్లించాలి అని మా నిరసనను తెలియజేయడం జరిగింది. ఒక వేళ ప్రభుత్వం స్పందించి మాకు 10 రోజులలో న్యాయం చేయనట్లయితే మేము కఠినమైన నిర్ణయానికి వెళ్లాల్సి వస్తుందని అవసరమైతే కళాశాలలను నిరవధికంగా బంద్ చేసి పరీక్షలను కూడా నిర్వహించమని తెలిజేయనైనది. కావున ప్రభుత్వం వెంటనే బకాయి ఫీజులు చెల్లించి తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి మేనేజ్మెంట్ సభ్యులు మరియు అన్ని యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి (కె యు), సీతారాం రెడ్డి (ఓ యు),నాగేందర్ రెడ్డి (ఎం జి యు),వెంకటేశ్వర రావు (ఎస్ యు),నారాయణ గౌడ్ (పి యు),సంజీవ రెడ్డి (టి యు),జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు రామా రావు,భాస్కర్ రావు, రమేష్,నాగయ్య,నర్సింహ యాదవ్,మారయ్య,జైపాల్ రెడ్డి గాయత్రి శ్రీనివాస్, వేణుమాధవ్ సైదా రావు , స్పందన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ తరపున టి.పి.డి.ఎం.ఏ ప్రెసిడెంట్ డా,,సూర్యనారాయణ రెడ్డి,కార్యదర్శి యాద.రామకృష్ణ,కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీధర్ రావు,పరమేశ్వర్కోశాధికారి శంకర్ మరియు దరిపల్లి ప్రవీణ్ కుమార్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీతో పాటు టీమ్ సభ్యులతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి వచ్చిన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యం,ప్రిన్సిపల్స్,అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహత్మ గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# సాగునీటి కోసం వంటావార్పు...



## -రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువుల నీళ్లు నింపాలి.. సాగునీటి సాధన జేఏసీ

రాజపేట,ఫిబ్రవరి1(నిజంచెపుతాం) మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని ఉన్న గొలుసు కట్టు చెరువులు నింపి ఇక్కడి రైతాంగాన్ని ఆదుకోవాలని గత కొన్ని రోజులుగా రైతు జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రైతు జేఏసీ ఆధ్వర్యంలో తమ నిరసనను తెలియజేస్తూ, శనివారం నమిలే గ్రామ చెరువులో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తన సొంత నిధులతో కాలువలు తవ్వించి రాజపేట మండలంలోని ఉన్న గొలుసు కట్టు చెరువులు అన్ని నింపుతామని హామీ ఇచ్చి విస్మరించారని ఎద్దేవా చేశారు. గత కొన్ని రోజులుగా రైతులు ఆందోళనలు చేస్తున్న ఎమ్మెల్యే స్పందించకపోవడంతో మండిపడ్డారు. రాజపేట మండలానికి సాగు నీరు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్,రైతు జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడుసట్టు తిరుమలేష్,బీజేపీ మండల అధ్యక్షుడు మేక రమేష్, కాయితి బాల్ రెడ్డి, మేక వెంకట్ రెడ్డి,భగవాన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,చిగుళ్ల బీరయ్య,శంకర్,అంకతి వెంకటేష్, ఆకిరెడ్డి నరసయ్య,బోయిని తిరుపతి,చింతల రాజు, పులి చంద్రమౌళి, బాలకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు





## -క్యాంప్ ఆఫీస్ లో రక్తదాన శిబిరం నిర్వహించిన అభిమానులు
## - అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నదాన వితరణ
## - ప్రభుత్వ దావాఖానాలో పండ్ల పంపిణీ

చౌటుప్పల్,ఫిబ్రవరి01 (నిజంచెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దామర గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. చలమల్ల కృష్ణారెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అదేవిధంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులో గల అమ్మానాన్న అనాధాశ్రమంలో అనాధలకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.మరియు చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చలమల్ల కృష్ణారెడ్డి వారి క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి,తన అభిమానులకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిమానుల అండదండలతో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ముందుకు వెళ్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి దోడ శ్రీనివాసరెడ్డి,చలమల్ల నరసింహారెడ్డి,గూడూరు వెంకటరెడ్డి,సుర్వి నర్సింహ గౌడ్,పాలకూర నాగరాజు,బిట్టు సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బడ్జెట్లో లేకున్నా సాధించే సత్తా కూటమిది

## - రాజ్యసభసభ్యులు సానా



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 1 :- ..మధ్య తరగతి ప్రజానీకానికి ఊరటనిచ్చే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రశంసించారు. రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి పోలవరం నిర్మాణ వ్యయాన్ని సవరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం హర్షించదగ్గ పరిణామమని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 30,436 కోట్ల వ్యయాన్ని, 411.15 మీటర్ల ఎత్తులో నీటి నిల్వకు అంగీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ధన్ ధాన్య యోజన పథకం కింద 100 వరకు వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్న ఆలోచన మరో హరిత విప్లవాన్ని సృష్టించగలదని ఆకాంక్షించారు. వికసిత భారత్ సాధించే దిశలో కేంద్ర బడ్జెట్ ను రూపొందించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం బడ్జెట్ లో ప్రస్తావించని అనేక అంశాలను కూడా సాధించే సత్తా తమ కూటమి ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేశారు. వరుసగా 8వ సారి కేంద్ర ఆర్థిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అభినందనలు తెలిపారు.

# చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న పోలీసులు

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఫిబ్రవరి 1 తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో 29-1-2025న పందలపాక గ్రామం వెలమపేట మొండివీధిలోగల బరకాల కొట్టు వద్ద కురుపూడి లలితేశ్వరి అనే వివాహిత అనుమానస్పద రీతిలో చనిపోయి ఉందని సదరు మృతురాలీ తల్లి బోడపల్లి పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు పై బిక్కవోలు ఎస్సై రవీంద్ర కుమార్ అనుమానస్పద మృతిగా కేసు నమోదుచేసి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ.నరసింహన్ నిరంతర పరిరక్షణలో డి.ఎస్.పి. పి విద్య ఆధ్వర్యంలో అనపర్తి సిఐ వి.ఎల్ వి.కే సుమంత్, బిక్కవోలు ఎస్.ఐ వి రవిచంద్ర కుమార్ మరియు సిబ్బంది బృందాలుగా ఏర్పడి జిల్లా ఐటి కోర్ టీం యొక్క సహకారంతో ముద్దాయి యొక్క సమాచారం తెలుసుకోవడం జరిగిందని తెలియజేశారు.సీ ఐ చెప్పిన వివరాలు ప్రకారం మృతురాలు లలితేశ్వరి కి బిక్కవోలు మండలం పందలపాక గ్రామానికి చెందిన ముద్దాయి దుర్గ



ప్రసాద్ కి పరిచయం ఉన్నట్లు సదరు పరిచయం అక్రమసంబంధంగా ఏర్పడినట్లు కొంతకాలంగా మృతురాలు ముద్దాయిని దూరంపెట్టినట్లు అది మనసులో పెట్టుకుని 29 - 1-2025 తెల్లవారుజామున ఆమె పనిచేస్తున్న కొట్టు వద్దకుపిలవగా ఆమె వెళ్లినట్లు అక్కడ ఇద్దరు మధ్య వాగ్వాదం జరగగా ముద్దాయి ఆమెని చంపేయాలనిఉద్దేశంతో అక్కడ ఉన్న కేబుల్ వైర్ ని మెడకుచుట్టి గట్టిగానొక్కి చంపేసి అక్కడ నుండి పారిపోయినట్లు తెలియజేశారు.మృతురాలి మరణం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుగుతుందని,లభించిన ఆధారాల ప్రకారం 30- 1-2025 రాత్రి 11 గంటల సమయంలో పందలపాక గ్రామం పందలపాక సెంటర్ వద్ద అనపర్తి సీ ఐ సదరు ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలియజేశారు.ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తుచేసి,సాంకేతిక పరిజ్ఞానం ద్వారా త్వరితగతిన చేదించిన అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి ఎల్ వి కే సుమంత్ బిక్కవోలు సబ్ ఇన్స్పెక్టర్ వీ రవిచంద్ర కుమార్ మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ.నరసింహన్ అభినందనలు తెలియజేశారు

# పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు పెంచాలి

## -ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పార్కింగ్ సమస్యలు తీర్చాలి

కాకినాడ,ఫిబ్రవరి 1 (నిజం ప్రతినిధి): కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో శనివారం ఉదయం ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం సమావేశం యూనియన్ అధ్యక్షులు కే. రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు జీతాలు పెంచాలని, పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, వారిని పర్మినెంట్ చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. కాకినాడ లో జిల్లా వ్యాప్తంగా ఉన్న పి.హెచ్.సి, సిహెచ్ సి, ఏరియా హాస్పిటల్ లు ను సందర్శించి హాస్పటల్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్, సానిటేషన్ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నామని, అన్ని హాస్పిటల్ లో పని విధానాలు ఒకటైన జీతాలు మాత్రం వేరువేరుగా మంజూరు చేస్తున్నారని కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పరిధి ముగిసిన ఇంకా కొత్త టెండర్ల విధానం అమల్లోకి రాలేదని, కొత్త కాంట్రాక్టర్ టెండర్ విధానంలో జిల్లా వ్యాప్తంగా సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికులకు ఒకే రకమైన జీతాలు మంజూరు చేయాలని, జిల్లా అంతట వారి సమస్యలపై త్వరలో ఆందోళన చేపడుతామని ప్రసాద్ అన్నారు. ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రి లో పనిచేస్తున్న చేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికులు అందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 26000 వేలు జీతం మంజూరు చేయాలని, పిఎఫ్ పిఎస్ఏ బకాయిలు చెల్లించాలని, ఈఎస్ఐ హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు మంజూరు ఆయన అన్నారు. ప్రభుత్వ సామాన్య హాస్పిటల్ లో చికిత్స కొరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమగోదావరి జిల్లా, విశాఖ జిల్లా రోజుకి 3500 నుండి 4000 వరకు పేద ప్రజలు వైద్యం నిమిత్తం వస్తున్నారని, వారికి బైక్ పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలం



కేటాయింపు పై జిల్లా కలెక్టర్ గారు, ఆస్పత్రి సూపరింటెండెంట్, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోవాలని ప్రసాద్ అన్నారు, ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జానుబాబు, మధు, వెంకటేష్, రమణమ్మ, అప్పన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ కు ఇచ్చిన ప్రాధాన్యత ఎపి కి ఇవ్వలేదు!!

## - కేంద్ర వార్షిక బడ్జెట్ 2025- 26 లో..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 1:- ..కూటమి ప్రభుత్వంలో బీహార్ పార్టీలు వలె కీలక భాగస్వామ్యంగా ఎపి పార్టీలు వున్నప్పటి కీ 2025-26 వార్షిక బడ్జెట్ లో బీహార్ కు దక్కిన ప్రాధాన్యత ఆంధ్రప్రదేశ్ కి లేకపోవడం కొత్త ప్రాజెక్టులు లభించక పోవడం దురదృష్టకరం గా వుందని పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు పేర్కొన్నారు. జి ఎస్ టి భారాలు తగ్గించలేదు.. బడ్జెట్ భారం సాధారణ మధ్యతరగతి పైనే వుందిపెరిగిన ధరలతో ఆదాయపు పన్ను విషయంలో 12లక్షల లోపు వారికి మినహాయింపు చూపినా మధ్య తరగతి వారందరికీ కలిసి వచ్చే అవకాశం కాదన్నారు. సిమెంట్ ఐరన్ పెట్రోల్ డీజిల్ వంటనూనె వంటగ్యాస్ రైతు వ్యవసాయ పరికరాల వంటి వాటిపై జి ఎస్ టి భారాలు తగ్గించే సంస్కరణలు కరువవ్వడం వలన సామాన్యులకు మధ్యతరగతికి నిత్య భారాలు తగ్గే అవకాశం కల్పించలేదన్నారు. కాకినాడ జిల్లా ప్రాజెక్టులూ గట్టెక్కలేదు..కాకినాడ పిఠాపురం రైల్వే మెయిన్ లైన్ విమానాశ్రయం స్మార్ట్ సిటీ స్కీం పొడిగింపు భరోసా లేకపోవడం వలన జిల్లా ప్ర

# విలువలతో కూడిన విద్యకు ఎంఎస్ఎన్ ప్రాధాన్యం..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 1: 1971లో నెహ్రూ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో స్థాపించబడిన ఎంఎస్ నారాయణ జూనియర్ కళాశాల ప్రారంభమై నేటికి 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆదివారం నిర్వహిస్తున్నామని డైరెక్టర్ ముతుకుమిల్లి శ్రీ విజయ్ తెలిపారు. శనివారం ఎమ్మెస్ నారాయణ కళాశాల ప్రాంగణంలో ఈ విషయాన్ని విజయ్ తెలిపారు. ఎంఎస్ నారాయణ జూనియర్ కాలేజ నేటికీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలు ఆదివారం మధ్యాహ్నం 3గంటల నుండి స్థానిక వివేకానంద పార్క్ ఆవరణలోని గోదావరి కళాక్షేత్రంలో ఈ కార్యక్రమం జరుగుతుందని సంస్థ కరస్పాండెంట్ ఎం లక్ష్మీతులసి తెలిపారు. ఈ రజతోత్సవ వేడుకల సందర్భంగా కాకినాడలో ఉన్నటువంటి 11 నుండి 20 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు తల్లిదండ్రులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నామని శ్రీవిజయ్ తెలిపారు.ఈ పోటీలలో కాకినాడ నుండి ఏ పాఠశాల లేదా కళాశాల నుండైనా విద్యార్థులు, తల్లిదండ్రులు ఎటువంటి ఎంట్రీ ఫీజు




లేకుండా పాల్గొనవచ్చున్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులను మూడు విభాగాలుగా విడదీస్తామని మరియు పోటీలలో పాల్గొనే తల్లిదండ్రులను జంటగా లేదా ఒంటరిగా కేటగిరీస్ విభజించి పోటీలు నిర్వహిస్తామని, ఇప్పటికే వందమందికి పైగా విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కెవిఎస్జి మురళీకృష్ణతో పాటు నగరంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులు హాజరు అవుతారని శ్రీవిజయ్ తెలియజేశారు.

# రాజుపాలెం నుండి రామవరం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పనులు పరిశీలించిన జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా కిర్లంపూడి నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 1:- కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామం నుండి జగ్గంపేట మండలం రామవరం గ్రామం వద్ద ఉన్న నేషనల్ హైవే ని కలుపుతూ 11 కిలోమీటర్లు 29 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు దృఢంగా వెయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తామరాడ వద్ద పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేస్తున్న సిమెంట్ రోడ్లు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరం రెడ్డి కాశిబాబు, చదరం చంటిబాబు, అనుకూల శ్రీకాంత్, జ్యోతుల రాంబాబు, కాళ్ల వెంకటేష్, దేవరపల్లి మూర్తి, బస్వా చిన్నబాబు, గంధం ఈశ్వరరావు, గోడే దొరబాబు, గొల్లపల్లి సూరిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హామీని అమలు కోరుతూ భవన నిర్మాణ కార్మికుల ధర్నా

## - సంక్షేమబోర్డు పథకాలు పునరుద్ధరించాలని డిమాండ్

## - ఏప్రియల్ 1 నుండి సంక్షేమబోర్డు పథకాల అమలును ప్రభుత్వం పరిశీలిస్తోంది - కలక్టర్ షాన్ మోహన్

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 1 :-..ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల జిల్లా కమిటీ సభ్యులు కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని కలెక్టర్ షాన్ మోహన్ గారికి అందించగా ఏప్రిల్ ఒకటి నుండి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలును ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారని తెలియజేసారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దేగల సత్యనారాయణ, కార్పెంటర్ సంఘం జిల్లా నాయకులు వీరబాబు మాట్లాడుతూగత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు 2019 నుండి సంక్షేమ పథకాలు నిలుపుదల చేసి తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించి భవన నిర్మాణ కార్మికులతో ఓట్లెయించుకున్న కూటమి నాయకులు పవన్ కళ్యాణ్, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తిగావస్తున్నా కూటమి మేనిఫెస్టో




హామీ మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించలేదని విమర్శించారు. ప్రభుత్వ ఖజానా నుండి ఒక్క రూపాయి కూడా కార్మికులకు చెల్లించాల్సిన అవసరం లేదని, 10 లక్షలు నిర్మాణ వ్యయం దాటిన భవనాల నుండి, ప్రాజెక్టుల నుండి ఒక శాతం లేబర్ సెస్ పేరుతో వసూలు చేసిన రెండు వేల కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డులో మూలుగుతున్నాయని పేర్కొన్నారు. మరోపక్క నిత్యం ప్రమాదాలలో మరియు అనారోగ్యాలతో చనిపోతున్న భవన నిర్మాణ కార్మికుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని, సంక్షేమ బోర్డులో మూలుగుతున్న నిధుల నుండి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఎనిమిది నెలల్లో ఒక్కరోజు కూడా సమయం లేకపోయిందా అని కూటమి నాయకులను ప్రశ్నించారు. తక్షణం సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించి, కార్మికులకు పెండింగ్లో ఉన్న క్లైముల పరిహారాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ సలహాదారు కరణం విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, ప్రకృతి ఈశ్వరరావు, పప్పుల వీరబాబు, ఎం.సత్తిబాబు, నక్కా రాజారావు, గరగ సుబ్రమణ్యం, బేవర బంగారయ్య, షేక్ వలీబాబా, జి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు గా సయ్యద్ అక్బర్ బాషా



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(చిత్తూరు జిల్లా): చిత్తూరు జిల్లాలోని మైనారిటీ లకు తగు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే మరియు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ ఆశీర్వాదంతో, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల ఆదేశాలతో చిత్తూరు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది సయ్యద్ అక్బర్ బాషాని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ప్రకటించారు. ఈసందర్భంగా అక్బర్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి కోసం కృషి చేసిన మైనారిటీ జాతీయ అధ్యక్షులు శ్రీ ఇమ్రాన్ ప్రతాప్ గిరికి, ఏపీసీ మైనారిటీ అధ్యక్షులు శ్రీ షాలి దాదా గాంధీకి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పోటుగారి భాస్కర్ కి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే నాయకులు, కార్యకర్తలతో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**- డిఆర్ఓ వెంకట్రావు..**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 1:కాకినాడలోని స్థానిక కలెక్టరేట్ కోర్టు హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు మాట్లాడుతూ తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ను విడుదల చేసిందన్నారు. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. అదే రోజునుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఈనెల 11న నామినేషన్లు పరిశీలన ఉంటుందని,13న నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 27న పోలింగ్, పోలింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి కాగా ఎఆర్వోలుగా ఆయా జిల్లాల డీఆర్వోఓ వ్యవహరిస్తారని తెలిపారు. ఉమ్మడి తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాలో 3,15,261మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 1,83,734 మంది, స్త్రీలు 1,31,507 మంది ఉన్నారని, 20 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని ఆయనకు తెలిపారు. ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలలో 440 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని 4664 మంది ఓటర్లు ఉన్నారని, తూర్పుగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలు 64441 మంది ఓటర్లు , ఏలూరు జిల్లాలో 62 పోలింగ్ కేంద్రాలు 43692 మంది ఓటర్లు , కాకినాడ జిల్లాలో 96 పోలింగ్ కేంద్రాలు 70343 మంది ఓటర్లు , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 95 పోలింగ్ కేంద్రాలు 64327 మంది ఓటర్లు, పశ్చిమ గోదావరి జిల్లాలో 93 పోలింగ్ కేంద్రాలు 69884 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ఈనెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఏలూరు కలెక్టర్ కార్యాలయంలోని క ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితాను ప్రచురించామని వెంకట్రావు తెలిపారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ నుండి కె కృష్ణ మోహన్, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి ఎస్ అప్పారావు, భారతీయ జనతా పార్టీ నుండి సిహెచ్ రమేష్ బాబు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఎం) నుండి పి వీరబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి బి జయ ప్రకాష్, తెలుగుదేశం పార్టీ నుండి జి సాయిబాబా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్ వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నుండి అడబాల వీర వెంకట సత్యనారాయణ, ఎన్నికల సెక్షన్ సూపరిన్డెంట్ జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ,డైరీ ఆవిష్కరణలో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బి. ధనరాజ్ అధ్యక్షతన అసోసియేషన్ సభ్యులందరూ, టిడిపి రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పమిడి భాస్కరరావు, జనసేన బాపట్ల సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల మహిళా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, టౌన్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు , బాపట్ల మండల అధ్యక్షుడు ముక్కామల శివ, ఆంధ్రేయ, అంజనేష్ నాయుడు, ఎమ్మెస్ సాఫ్ట్వేర్ అధినేత శేషు, హైమావతి, ఝాన్సీ, నజ్మ, రాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రయాణికుల సమస్యపై స్పందించిన అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ :- వి ఎల్ వి కె సుమంత్



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఫిబ్రవరి 1 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం: బిక్కవోలు మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ కి ఇబ్బందిగా రోడ్డుకి ఆనుకునిఉన్న వ్యాపారం రోడ్డుపక్క స్థలంలో టెంట్ వేసి దానికి ఉన్న తాడు,ఊసలు రోడ్డుపైకి రావడంతో దానికి కొద్ది దూరంలోనే మలుపు ఉండడంతో వాహనాల తప్పుకోవడానికి దారి లేక ట్రాఫిక్ జామై మరియు రాత్రిపూట చీకట్లో ఆఊసలు కనబడక ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలగడంతో వారుఇచ్చిన ఫిర్యాదు కి,వార్త కదనాలుకి స్పందించినా అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్,బిక్కవోలు ఎస్సై.రవిచంద్ర కుమార్ సంఘటన స్తలానికి చేరుకొని ఆ షాప్ యజమానితో మాట్లడి ప్రజలుకి ఇబ్బందికలిగేలా ఇలా రోడ్డుపక్కన వ్యాపారంచేయడం మంచిదికాదని, ఇంకా వెనకకు జరుపుకోవాలని ఇక్కడ సెంటర్ పాయింట్ కనుక జాగ్రత్తలు పాటించమని యజమానికి సిఐ సుమంత్ తెలియచేశారు అది క్లియర్ చేసి పక్కకు జరపడానికి వ్యాపారస్తుడు మూడురోజులుటైమ్ అడిగినట్టు సి ఐ మీడియా కి తెలియచేశారు.సమస్యపై స్పందించిన సి ఐ మరియు ఎస్ఐలకు ప్రయాణికులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు

# నూతన డీజీపిని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల జిల్లా ఎస్పీ



బాపట్ల (నిజం చెపుతాం)రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తా ని శుక్రవారం మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్రప్రభుత్వం ఈరోజు ప్రవేశబెట్టిన బడ్జెట్ రైతులకు అత్యంత ఉపయోగకరమైన బడ్జెట్ -నల్లమిల్లి



అనపర్తి :కేటంద్రబడ్జెట్ గురించి మీడియాతో ఏమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం ప్రవేశబెట్టిన బడ్జెట్ ప్రజారంజకమైన బడ్జెట్తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి) ఫిబ్రవరి 1 నిజం చెప్తాము న్యూస్మఖ్యంగా రైతులకు అత్యంత ప్రయోజనం చేకూర్చే బడ్జెట్ ఇదిగత పది సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న సంస్కరణల పలితం ఈరోజు కనబడుతుంది.సామాన్యులకు ఇన్ కం టాక్స్ లో అనేక రాయితీలివ్వడం, పప్పు ధాన్యాలను ప్రమోట్ చేయడం కోసం స్వయం సమృద్ధి పథకం ప్రవేశ పెట్టడం, పళ్ళు కూరగాయలను పండించేవారికి పెసిలిటీస్ కల్పించడం, ప్రత్తికి జాతీయమిషన్ ని ఏర్పాటు చేయడం తద్వారా రైతులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని మూడు లక్షల నుండి ఐదు లక్షలకు పెంచడం ద్వారా 7.7 కోట్ల మంది రైతులకు లబ్దిని కలిగించింది.ఆంధ్రప్రదేశ్ రైతులకు ఇప్పటికే బడ్జెట్ సంబంధం లేకుండా 3 లక్షల కోట్లు రూపాయిలు నిధులు మంజూరు చేయడం జరిగింది. దాన్ని ఈరోజు బడ్జెట్ లో రెగ్యులరైజ్ చేయడం జరిగిందిగడచిన ఏడునెలలుగా కేంద్రప్రభుత్వం ఏపికి చేకూర్చుతున్న ప్రయోజనాలను బడ్జెట్ లో పొందుపరచడం ద్వారా దానికి స్వయంప్రతిపత్తి కల్పించడం జరిగింది.ప్రజారంజక బడ్జెట్ ని అందించిన కేంద్రప్రభుత్వానికి, ప్రధానమంత్రి మోడి గారికి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను

# పారిశుధ్య పనుల పరిశీలన.. యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ తనిఖీ..



**- కాకినాడ నగరంలో కమిషనర్ భావన విస్తృత పర్యటన.**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 1 :-....ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తూ.. కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ శనివారం తెల్లవారుజాము నుంచి కాకినాడలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ ఎలా జరుగుతుందనే విషయాన్ని పరిశీలించారు. నగరంలోని రామకృష్ణారావు పేట తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ భావన పరిశీలించారు. చెత్త సేకరణ, తరలింపు, వాహనాల పనితీరును గమనించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ను పరిశీలించారు. కెన్నల్స్ కనస్ట్రక్షన్స్ను పరిశీలించి, నాణ్యతపై ఆరా తీశారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**- బాపట్ల పట్టణ ఎస్సై చంద్రవతి**



బాపట్ల(నిజంచెపుతాం)ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ వాడకం తప్పనిసరి అని అది మీకు నీ కుటుంబానికి భద్రత అని బాపట్ల పట్టణ ఎస్సై చంద్రవతి అన్నారు.లి బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద శనివారం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలని ద్విచక్ర వాహనదారులకు తెలిపారు. హెల్మెట్ వాడి రోడ్డు ప్రమాదాలనుండికాపాడుకోవాలన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడిన, మద్యం సేవించి వాహనాలు నడిపినా చర్యలు కఠినంగా ఉంటాయన్నారు.లి మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసుల నమోదుకు వెనుకాడేది లేదన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు

# ద్యార్థులతో కారు కడిగించిన ఉపాధ్యాయురాలు

**-వెంకటాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నిర్వాకం...**



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా):ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం, వెంకటాపురం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయురాలు తన కారును పాఠశాల ఆవరణలో విద్యార్థినులతో కడిగిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ముగ్గురు విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయురాలు సైతం కారును శుభ్రం చేస్తుండటం దృశ్యాల్లో నమోదైంది. ఇది సర్వత్రా చర్చనీయాంశం కావడంతో ఉన్నతాధికారులు సైతం దృష్టి పెట్టారు. ఈ విషయమై ఎంఈవో కె.శ్రీనివాసరావుని "నిజం చెపుతాం" ప్రతినిధి వివరణ కోరగా... తాను ఆ వీడియో చూశానని, ఎంఈవో-2 మధుసూదన్‌రావు సదరు అంశంపై విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అంశాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు వివరించారు.

# వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



నిజం న్యూస్ యు.కొత్తపల్లి మండలం రిపోర్టర్ సతీష్ :కాకినాడ జిల్లా, యు కొత్తపల్లి మండలం, ఉప్పాడ సముద్రంలో వేటకు వెళ్లి సముద్రంలో పడి మత్స్యకారుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఉప్పాడ పంచాయతీ సురాడా పేటకు చెందిన సూరడా అప్పారావు (19) శుక్రవారం ఉదయం 4 గంటలకుచేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు సముద్రంలో పడిపోయాడు, పక్కనున్న కొన్ని బోట్లు గాలించి కొందరు మత్స్యకారులు సముద్రంలో దిగి గాలించగా కొంత సమయం వరకు మృతుడు కనిపించలేదు, సుమారు మూడు-నాలుగు గంటలు గడిచిన తర్వాత మృతుడునీ వలలు వేసి పట్టుకోగా, మృతుడిని ఉప్పాడ పోలీస్ లు పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వం జనరల్ హాస్పిటల్ కి తరలించారు.

## చందుర్తి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం




చందుర్తి ఫిబ్రవరి 1(నిజం న్యూస్): శనివారం రోజున చందుర్తి మండల కేంద్రంలోని నరసింగపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10తరగతి ప్రత్యేక తరగతులకు హాజరువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుపై నిమ్మకాయులు కొబ్బరికాయులు

**- క్షుద్ర పూజలుచేస్తున్నారని గ్రామస్తులు అనుమానం**



రేవల్లి మండల రిపోర్టర్ 01 (నిజం చెపుతాం) ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని పరిస్థితులు వింతగా కనిపిస్తున్నాయి. గుడిలో పూజ చేయాల్సిన నిమ్మకాయలు, అగర్బత్తిలు, పసుపు, కుంకుమ, టెంకాయలు వంటివి మూడు బాటల కూడలిలో పూజలు చేసి పడేస్తున్నారు. మరి నిత్యం పూజలు చేయాల్సిన దేవాలయాల్లో మాత్రం మద్యం సేవించి మాంసపు ముక్కలు అక్కడే పడేసిన సంఘటన అందరికి తెలిసిన విషయమే. దీనిని గమనిస్తే పూజలు చేయాల్సిన దేవాలయాల్లో అసాంఘిక కార్యకలాపాలు చేసి ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు. గ్రామంలో అర్ధరాత్రి సమయంలో కొందరు క్షుద్ర పూజలు చేసి వాటిని ఇళ్ల ముందు పడేస్తున్నారని గ్రామస్తులు భయపడుతున్నారు. ఈ విషయాన్ని రేవల్లి మండల ఎస్ఐ రాముకు సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పై సోనియా గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**- బిజెపి ఎస్టీ మోర్చా తిరుపతి నాయక్**



రేవల్లి మండల రిపోర్టర్ 01 (నిజం చెబుతాం)రేవల్లి మండల బీజేపీ ఎస్టీ మోర్చా తిరుపతి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రపతిపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. "బోరింగ్", "రబ్బరు స్టాంప్" అనే అహంకార వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడియే, రాష్ట్రపతి హోదాను కించపర్చడం, గిరిజన మహిళను అవమానించడం దారుణం. గాంధీ కుటుంబం కాకుండా ఇతర వ్యక్తులు ఉన్నత పదవులు చేపడితే సహించలేరు. గిరిజన మహిళను అవమానించడం బాధాకరం. సోనియా వ్యాఖ్యలు భారతీయుల మనోభావాలను దెబ్బతీశాయి. కాంగ్రెస్ వైఖరిని మహిళా సమాజం, దేశ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించిన సోనియా గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు.

## మహబూబాబాద్ జిల్లా పిడిఎస్యు నూతన కార్యవర్గం ఎన్నిక.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి01, (నిజం న్యూస్)మహబూబాబాద్పట్టణంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం (కా..దుస్సా చేరాలు నగర్) నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్‌లో జిల్లా నూతన కార్యవర్గాన్ని 11 మందితో శనివారం ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గాన్ని పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ ప్రకటించారు. జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి: బాణోత్ దేవేందర్, సహాయ కార్యదర్శి వినోద్, కోశాధికారి ఎ నూతన్, సభ్యులు హనుమంతు సాగర్, రాంబాబు, సౌజన్య, సందీప్, కో ఆప్షన్ అదేవిధంగా ఈ కౌన్సిల్ లో జిల్లా విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యక్రమాలను, పలు విధాల తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందని జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు నవీన్ దేవేందర్ లు తెలిపారు.

# పిల్లల ఆరోగ్యానికి ప్రాణాంతకం, కొనో కార్పస్ చెట్లు

**-శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు**

**- వెంటనే తొలగించాలని స్థానికుల ఆగ్రహం**

చందుర్తి ఫిబ్రవరి 1(నిజం న్యూస్):పచ్చని చెట్లు ప్రగతికి సోపానాలు పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుంది. కానీ అన్ని రకాల చెట్లు మనకు మేలు చేస్తాయని అనుకోకూడదు. పర్యావరణానికి హాని చేకూర్చే చెట్లూ ఉంటాయి. అటువంటి ప్రమాదకరమైన మొక్కల్లో కోనోకార్పస్ ఒకటి. మాంగ్రూవ్ మొక్కలుగా పిలిచే వీటిని అవగాహన లేక రోడ్ల పక్కన, డివైడర్ల మధ్యలో విరివిగా నాటుతున్నారు. పచ్చదనం, అందం కోసం పెంచితే వీటివల్ల నష్టమే ఎక్కువని నిపుణులు చెపుతున్నారు. ఈ కోనో కార్పస్ మొక్కలు చందుర్తి మండలంలోని మర్రిగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పెంచారు. ఈ ప్రభుత్వ పాఠశాలలోని స్థలాన్ని పల్లె ప్రకృతి వనానికి కేటాయించి అందులో ఈ కోనొకార్పస్ 50 నుండి 60 మొక్కలు పెంచారు. మర్రిగడ్డ గ్రామనికి చెందిన స్థానికులు చెబుతున్న విషయం ఏమిటంటే ఈ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు, ఉమ్మెత్త వంటి పుప్పొడి రేణువులు తాకడం వల్ల కొంత మందికి స్కిన్ అలర్జీ వస్తుంది. వాటి వాసన పీల్చినప్పుడు శ్వాసనాళాలు, ఊపిరితిత్తుల్లో కొన్ని రసాయినాలు విడుదలై శ్లేష్మం పెరిగి కఫం, దగ్గు, శ్వాసలో ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంటుందని పిల్లల ప్రాణాలను ఈ చెట్లకు పణంగా పెట్టి, వారితో ఆటలాడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పర్యావరణ సమతుల్యతకు విఘాతం కలిగిస్తున్నాయని, పక్షులు వాలని ప్రాణాంతక చెట్లను అవగాహన లేక విరివిగా ఈ పల్లె ప్రకృతి వనంలో నాటారని, కోనోకార్పస్ చెట్లను తొలగించాలని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆదేశలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆహ్లోదం మాటున అనర్థాలే జరుగుతున్నాయని స్థానికులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ఈ చెట్లను తొలగించాలని చెబుతున్నారు. ఈ విషయం పైన ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్ ను వివరణ కోరగా పాఠశాలలో నాటిన కోనో కార్పస్ చెట్లను తొలగించుట కోసం స్థానికులు కానీ, పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఈ విషయం మా దృష్టికి ఎప్పుడు తీసుకురాలేదు. స్థానికులు కానీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తమకు తెలియజేస్తే తగు జాగ్రత్తలు తీసుకుంటామని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.



# రైతులు సౌర శక్తిని ఉత్పత్తి చేసి అధిక ఆదాయాన్ని పొందవచ్చు

**- సూపరింటెండెంట్ ఇంజనీర్. మహబూబాబాద్ సర్కిల్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01, (నిజం న్యూస్)రైతులు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి తమ బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చని మహబూబాబాద్ సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేసారు . టిజి రెడ్కో రైతులు, అర్హతగల లబ్దిదారుల నుండి సోలార్ ప్లాంట్ పెట్టుకోవడానికి , వాళ్ళ పేర్లు పొందుపరచడానికి ఆసక్తి వ్యక్తి కరణ (ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ కాల్ ) పిలుస్తున్నామని చెప్పారు .4000 ఎం డబ్ల్యూ సోలార్ ప్లాంట్లు రైతుల బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చున్నారు . సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి ఈ క్రింద జాబితా పొందుపరచబడినది . రైతులు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలు , రైతు సమూహాలు, నీటి వినియోగదారుల సంఘాలు, సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాలు , పంచాయితీలు , గ్రామా సంస్థలు , మండల సమాఖ్యలు , డెవలపర్స్ (రైతుల భూమి లీజు ఒప్పందం ద్వారా). 33/11 కెవి సబ్ స్టేషన్ కి దగ్గర భూములు ఉండటం వలన తరలించే లైన్ ఖర్చులు తక్కువ అవుతాయని అన్నారు . 500 కె డబ్ల్యూ నుండి 2 ఎం డబ్ల్యూ వరకు ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని , ఒక మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేసుకోవడానికి 3.5 నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుంది అని తెలిపారు. టీజీ ఎన్పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టి.జి.ఇ.ఆర్.సి) నిర్ణయించిన టారిఫ్ ప్రకారం ఉత్పత్తి చేయబడిన విద్యుత్తును కొనుగోలు చేస్తుందని అన్నారు . బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను ఆదాయ వనరులుగా మార్చుకొని, 25 సంవత్సరముల పాటు రైతులు నిలకడైన ఆదాయము పొందుతారని తెలిపారు . రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవలని , తమ బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల ద్వారా స్థిరమైన ఆదాయ వనరులుగా మార్చుకొని ఆర్థికంగా పరిపుష్టం కావడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పిలుపు నిచ్చారు . మరిన్ని వివరాల కోసం మరియు దరఖాస్తు నమోదు చేసుకోవడానికి డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ . టి జి రెడ్కో . తెలంగాణ జి ఓ వి. ఇన్ వెబ్ సైట్ లో లాగిన్ కావాలని కోరారు . దరఖాస్తు చేసుకోవడానికి 22,02, 2025 చివరి తేదీ అని వివరించారు . టిజిరెడ్కో డిజియం: 6304903933, జియం 9000550974 నంబర్లలో సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని కోరారు .



# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**- ఎన్నికల ప్రవర్తన నియమావలినీ పకడ్బందీగా అమలు చేయాలి.**

**- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ.**

**- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.**

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి-01, (నిజం న్యూస్)శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు,



ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 16 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 1658 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.పి.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా రాజేష్.**

బయ్యారం:ఫిబ్రవరి. 01. (నిజం చెపుతాం )బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూక్యా రాజేష్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో విద్యార్థులకు సరైన విద్య,వసతిగృహాలలో నాణ్యమైన ఆహారం దొరికే పరిస్థితి లేదని ఆర్థిక నిధులలో కేవలం 6% కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖకు కేటాయించి తీరని అన్యాయాన్ని చేస్తూ చదువుకునే వారికి విద్యను దూరం చేసే కుట్రని చేస్తున్నాయని మండిపడ్డారు.విద్యాశాఖకు కనీసం 30% నిధులను కేటాయించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా,దేశవ్యాప్తంగా దశలవారీగా రాజీలేని పోరాటాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు వంశీ, గోపి,రాజ్ కుమార్,మురళి ప్రశాంత్,సురేష్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# ఈ సమా జానికి నేను చేయాల్సింది చాలా ఉంది



- నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు డాక్టర్, వివేక్, కిసాన్ పరివార్ సీఈవో.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01, (నిజం న్యూస్)రెండు సంవత్సరాల లోపు తెలంగాణలో మోడల్ స్కూల్ ఎలా ఉంటుందో మానుకోట మోడల్ స్కూల్ ను అభివృద్ధి చేసి చూపిస్తా. కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ అన్నారు.గోల్డ్ మెడలిస్ట్ అమ్మాయికు ఐదు నెలల డైట్ చార్జీల కోసం తక్షణ ఆర్థిక సహాయం కింద 17000/- అమ్మాయికి అందజేసిన డాక్టర్ వివేక్..నేను ఈ సమాజానికి చేయాల్సింది చాలా ఉంది.విద్యార్థులతో పాటు సాదాసీదాగా కింద కూర్చొని మాట్లాడిన డాక్టర్ వివేక్,ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ గొడుగు శ్రీను, కిసాన్ పరివార్ మండల కోఆర్డినేటర్లు శివవర్మ నాయక్, విష్ణు నాయక్,వెంకన్న,గణేష్ రవి, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# గీతాంజలి హైస్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

## - విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఫిబ్రవరి 1(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఒకరోజు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల వలె పిల్లలకు పాఠాలు బోధించారు. విద్యార్థులు తమ అనుభవాలను తెలుపుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శమని, విద్యార్థులకు పాఠాలు నేర్పించడం వెనక ఉపాధ్యాయుల ఎంతో కృషి ఉందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ వేములపల్లి సుబ్బారావు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో మంది భావిభారత పౌరులను తీర్చిదిద్ది, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకాలుగా ఉండే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి



పాఠాలు బోధించిన తీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఎండి షిఫా మెహవిన్, ఎంఈఓ గా పూజిత, చైర్మన్ గా ఆయేషా, ప్రిన్సిపల్ గా అక్షిత రెడ్డి మరియు సుమారు 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉన్నారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# పదిలో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి .జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## - పది లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 ( నిజం న్యూస్)పదో తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా వారిలో ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో గత రెండు రోజులుగా జిల్లాలో 88 పాఠశాలలకు చెందిన ఆక్టివ్ టీచర్లకు కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ అనే అంశంపై కొనసాగుతున్న ఓరియంటేషన్ కార్యక్రమానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెడితే



ఆశించిన ఫలితం దక్కుతుందన్నారు. నేర్చుకున్న అంశాలను పాఠశాలలోని మిగతా సబ్జెక్టుల ఉపాధ్యాయులకు వివరించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు పరీక్షల పట్ల భయం, ఆందోళనను తొలగించాలన్నారు. గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా పది లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులలో పఠనాసక్తినీ పెంచాలన్నారు. వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించిన విద్యాశాఖ అధికారిని, జిల్లా విద్యా శాఖను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ గోవిందరాజులు, ఏ ఎం వో విద్యాసాగర్, సీ ఎం ఓ రాజేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్ టోర్నమెంట్ పోటీలో బ్రాంజ్ మోడల్ సాధించిన వేలేరు ఎస్సై సురేష్



వేలేరు ఫిబ్రవరి 1(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం కరీంనగర్ జిల్లాలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించిన వేలేరు మండల ఎస్సై సురేష్ కు వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ వేలేరు కబడ్డీ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# కలర్స్ థీమ్ పార్క్ ప్రారంభించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( నిజం చెబుతాం )మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపన రూపాయలు 3 కోట్లతో ఏర్పాటు చేసినటువంటి కలర్స్ థీమ్ పార్క్ ను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కలర్స్ థీమ్ పార్క్ ఆహ్లాదకరంగా బాగుందని అన్నారు. చిన్నారులు పెద్దలు కలిసి ఉదయం సాయంత్రం వేళలో పార్కులో సేద తీర్చవచ్చని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా అవసరమైన చోట పార్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు దొరకడం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. ముందుండి పనులను ఎమ్మెల్యే చేపిస్తారని ఆమె ఎమ్మెల్యేని అభినందించారు . అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ ప్రజలు పార్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా నియోజకవర్గ పరిధిలోని అవసరమైన చోట పార్కులను రోడ్లను మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం కార్పొరేటర్ థీమ్ పార్క్ లో ఓపెన్ జిమ్, లైటింగ్ షో, వంటివి



ఏర్పాటు చేయాలని మేయర్ ని పన్నాల దేవేందర్ రెడ్డి కోరారు. దీనికి మేయర్ స్పందిస్తూ అధికారులను ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ప్రస్తుతం ఉన్న పార్కులో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన చెత్తను డంపింగ్ చేస్తూ ఉండేది. సూర్య నగర్ ఎస్సీ బస్తి, సుభాష్ నగర్,ఎన్ఎఫ్సీ నగర్ ఇతర కాలనీ వాసులతో పెద్దలతో కలిసి పోరాట అనంతరం




ఇక్కడ పార్కును ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. థీమ్ పార్క్ నిర్వహణ కోసం కమిటీని వేసుకొని నడిపిస్తే బాగుంటుందన్నారు.మేయర్ ,డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే పార్కును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్, ఇంజనీరింగ్ అధికారులు మల్లాపూర్ డివిజన్ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 1 (నిజం చెబుతాం)చెట్ల కొమ్మలను కత్తిరించడం సబ్‌స్టేషన్ నిర్వహణ షెడ్యూల్ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం,11 కేవీ ఎగవుడ్ ఫీడర్ ఉదయము 11:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు క్రింది స్టేడియం రోడ్ , %×ణూ% మున్సిపల్ కార్యాలయం 33/11 %ఖు% హబ్సిగూడ వీధి సంఖ్య 8 ఎస్ ఎస్ స్టేడియం ఫీడర్ విద్యుత్తు అంతరాయం.11:30 గంటల నుండి 12:30 గంటల వరకు ఉప్పల్ స్టేడియం మరియు సెంట్రల్ ఇన్స్టిట్యూట్ మొదలైనవి 33/11కేవీ స్ట్రీట్‌నో 8 సబ్‌స్టేషన్ నుండి వెలువడే ఫీడర్. పలు ప్రాంతాలలో విద్యుత్ సప్లై లో అంతరాయం కలగని ఉందని ఎం నిఖిల్ అసిస్టెంట్ ఇంజనీర్ టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ ఉప్పల్ విభాగం తెలియజేశారు

# . మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ ను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1 ( నిజం న్యూస్)జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సహకారంతో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారిలో త్వరలో ప్రారంభించబోయే నూతన పెట్రోల్ బంక్ ను శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే ఈ పెట్రోల్ బంక్ ను మహిళా సంఘాల సభ్యులే నిర్వహించనున్నారు. దాదాపు ప్రారంభానికి సిద్ధమైన బంక్ ను కలెక్టర్ పరిశీలించి, ఇంకా పెండింగ్ లో ఏమైనా పనులు ఉంటే తర్వాత పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిపొన్నం ను కలిసిన వీరబోయిన రజిత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( నిజం చెబుతాం ) శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడులు మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు వీరబోయిన రజిత,

# పద్మశాలీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

## - విజయవంతమైన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( నిజం చెబుతాం )ఉప్పల్, చిల్కానగర్, బీరప్ప గడ్డ ప్రాంతాల పద్మశాలి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం ఉప్పల్ లోని కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్స్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. సమ్మేళనంలో చేనేత మగ్గాన్ని ప్రదర్శించడంతో అందరూ ఆసక్తిగా చూశారు. ఉప్పల్ ప్రాంతంలో మొట్ట మొదటిసారిగా 2500 మంది పద్మశాలి కుటుంబ సభ్యులతో నిర్వహించబడినటువంటి ఈ సమ్మేళనం కనీ విని ఎరుగని రీతిలో ఉప్పెనలా, జనసంద్రంలా పద్మశాలి సమాజం హాజరయ్యారు. ఈ మహా సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఉప్పల్ ప్రాంతంలో 2000 మంది తో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం గొప్ప విషయమని అందుకు నిర్వాహకులను అభినందించారు. రాబోయే ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా పద్మశాలి సమాజ ఉంటుందని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో పద్మశాలి కుటుంబాలకు ప్రత్యేకంగా వైకుంఠధామం కోసం స్థలం కేటాయింపు చేయవలసిందిగా చేసిన అభ్యర్థన మేరకు తాను ముందుండి కృషి చేస్తానని స్థల సేకరణకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ అందచేశారు. ఈ కార్యక్రమానికి హాజర్కైన ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ పద్మశాలీలందరూ అన్ని రంగాలలో ముందుండాలని తెలుపారు, రామంతాపూర్ వంటి ప్రాంతాలలో పద్మశాలీలందరూ ముందుండి ప్రత్యేక స్మశాన వాటిక, సామాజిక భవనాలను నిర్మించుకున్నారు, ఉప్పల్ ప్రాంతంలో కూడా పద్మశాలి సమాజం ముందుండి ప్రత్యేక వైకుంఠ ధామం, సామాజిక భవనాలను నిర్మించుకోవాలని తెలిపారు. అందుకు స్థల సేకరణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ తాను నిరుపేద నేత కార్మికుల కుటుంబం నుంచి వచ్చినట్లు తెలియజేశారు. ద్రౌపదికి వస్త్రాలు అందించింది శ్రీకృష్ణుడు భగవానుడైతే, సమాజం మొత్తానికి వస్త్రాన్ని అందించిన నేతన్నలు కూడా భగవంతుని స్వరూపులని తెలియజేశారు. చట్టసభల్లో కూడా చేనేత సమాజం ప్రజా ప్రతినిధులుగా రాణించాలని తెలియజేశారు. పోరాటాల్లో కూడా పద్మశాలి సమాజం ముందుండాలని తెలియజేశారు. ఉప్పల్ ప్రాంతంలో ఇంత మంది పద్మశాలి కుల బంధువులను చూడడం మొట్టమొదటిసారి అని ఈ సందర్భంగా నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందించారు. రాబోయే ఎన్నికల్లో మన ఐక్యతను ప్రదర్శించి ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలని తద్వారా మాత్రమే రాజ్యాధికారం సిద్ధిస్తుందని తెలియజేశారు. ఇంత పెద్ద కార్యక్రమానికి రూపకల్పన చేసి విజయవంతం చేసిన నిర్వాహకులు ఉప్పల్ పద్మశాలి సంఘం,బీరప్ప గడ్డ పద్మశాలి సంఘం, చిల్కానగర్ పద్మశాలి సంఘ నాయకులకు అభినందనలు తెలిపారు. గతనెల రోజులుగా ఈ కార్యక్రమ విజయవంతం కోసం కృషిచేసిన సమన్వయకర్తలు సామల నాగరాజు, పెండెం నాగార్జున, సామల కృష్ణ, సకినాల ప్రసాద్, ఎన్నం రాజేందర్, బెజగం శ్రీనివాస్ ,దేవసాని బాలచందర్, రాచకొండ శివ కుమార్ తదితరులను అభినందించారు. ఈ సందర్భంగా హాజరైన అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ పద్మశాలి సమాజం ఐక్యంగా ముందుకెళ్లాలని రాబోయే ఎన్నికల్లో మన పద్మశాలి కార్యకర్తల ను గెలిపించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర



అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పద్మశాలి కులస్తులను కనీసం 500 మందికి తగ్గకుండా ఎన్నికల్లో నిలబెట్టి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు, ఈ ఐక్యత రేపు మన అభివృద్ధికి నాంది అని తెలియజేశారు. ఈ సమావేశానికి చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజు, నాచారం కార్పొరేటర్ సాయి జన్ శేఖర్ హాజరై సందేశమిచ్చారు. చిలుకానగర్, బీరప్ప గడ్డ పద్మశాలీ సంఘాల అద్యక్షులు సకినాల ప్రసాద్, సామల కృష్ణ ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాన్ని సామల నాగరాజు, పెండెం నాగార్జున, రాచకొండ శివ కుమార్, పాము రాజేష్ లు సమన్వయ కర్తలుగా నిర్వహించారు. రాబోయే కాలంలో ఇదే ఐక్యతను ప్రదర్శించి అనుకున్నటువంటి లక్ష్యాలు చేరుకోవాలని కోరారు. మొదట సమావేశ ప్రారంభంలో ఈ సమావేశ రూపకల్పనకు, పద్మశాలి ఐక్యత ప్రదర్శించుటకు, ఉప్పల్ ప్రాంతంలో పద్మశాలీల ప్రత్యేక వైకుంఠధామం, సామాజిక భవనాల నిర్మాణం వంటి తక్షణ అవసరాలు సాధించుట వంటి అంశాలపై సమన్వయకర్తలు సామల నాగరాజు, పెండెం నాగార్జున లు మాట్లాడారు.

# ఓపెన్ డ్రైన్ నాలాను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 (నిజం చెబుతాం)శనివారం డివిజన్ అభివృద్ధి పనులలో భాగంగా శ్రీనివాసపురం, వివేక్ నగర్, లో ఓపెన్ డ్రైవ్ నాలాను అధికారులతో కలిసి పాల్గొన్న రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఎక్కడ నాణ్యత లోపం లేకుండా పనులు జరగాలని కాంట్రాక్టర్లకు సూచించడం జరిగింది, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని జరుగుతున్న పనులను పరిశీలించారు, కార్యక్రమంలో డి ఈ నాగమణి, ఏఈ శ్వేత, తదితరులు పాల్గొన్నారు

# జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( నిజం చెబుతాం)శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, జిహెచ్ఎంసి జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి డివిజన్ లోని పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది రామ్ రెడ్డి నగర్, సాయి చిత్ర నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు త్వరగా పూర్తి చేయాలని డివిజన్లో మంచినీటిలో మురుగునీటి కలుషిత జలాల కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిఎండి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# రాష్ట్రపతి హేళన చేసిన వారిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**- తీవ్రంగా ఖండించిన బీజేపీ నాయకులు**

**- జిల్లా నాయకులు లింగంపల్లి రమేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భారతదేశ ప్రథమ పౌరురాలైన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి మురుము ని కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ మరియు రాహుల్ గాంధీ రాష్ట్రపతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు లింగంపల్లి రమేష్ తీవ్రంగా ఖండించడం జరిగిందిరాష్ట్రపతి అయిన ఒక ఆదివాసి మహిళను వారి అనుచిత వ్యాఖ్యలతో మనోవేదనకు గురి చేసినందుకుగాను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయవలసిందిగా మరియు భారతదేశ అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తిని అవమానపరిచినందుకు సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి భారత దేశ పౌరసత్వాన్ని వెంటనే రద్దు చేయాలని ఇట్టి విషయాన్ని అత్యంత న్యాయస్థానం సుమోటాగా స్వీకరించి తగు విచారణ జరిపించి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రానున్న కాలంలో ఇలాంటి సాహసం ఎవరు చేయకుండా ఉండేలా శిక్షలు విధించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పద్మశాలి భవనం నందు శనివారం నాడు శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను మణుగూరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మణుగూరు మండల పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ.. శ్రీ మార్కండేయ వంశంలో జన్మించడం మన పద్మశాలీల అదృష్టమని ఇలాంటి వంశంలో పుట్టినందుకు మనం ఎంతో గర్వంగా అదృష్టంగా భావించాలని అన్నారు. పద్మశాలీల ఐక్యత, వంశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వ రపు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు ,ఉపాధ్యక్షులు అందే వెంకటేశ్వర్లు,కొరివి బసవయ్య, వెనకాల వెంకన్న, జాగరపు కనకయ్య, సిరిపురం కోటేశ్వరరావు, తాడి సత్యనారాయణ ,కొరివి రంగయ్య, తదితరులు పద్మశాలి కుల బంధువులు పాల్గొనడం జరిగింది.

# మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో నూతన శిఖర ప్రతిష్ట, పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 1 (నిజం చెబుతాం) మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిచే స్వామి వారి సన్నిధిలో భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట (సుదర్శన చక్రం) కుంభాభిషేకం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 13 మెనీ హైమాస్క్ లైట్లు ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల

**- కాంతివంతమైన డివిజన్ గా ఏర్పాటు చేస్తాం, కార్పొరేటర్ బన్నాల**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( నిజం చెబుతాం )చిల్కానగర్ డివిజన్లో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వివిధ కాలనీలలో బస్తీలలో కలిపి 13 మినీ హైమాస్క్ లైట్లు ప్రారంభించడం జరిగింది, అనంతరం ఆ కాలనీలలో కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి మినీ హైమాస్క్ లైట్లు ప్రారంభించడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో ముఖ్యమైన చౌరస్తాలలో చీకటిగా ఉన్న ప్రాంతాలలో ఈ మినీ హైమాస్క్ లైట్లు ఏర్పాటు చేశామని బస్తీలలో కాలనీలలో ముఖ్యంగా మహిళలకు ఆడపిల్లలకు రాత్రిపూట ఆకతాయిలతో ఇబ్బంది పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఈ లైటులను ఏర్పాటు చేశామని కొనియాడారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు వి బి నరసింహ, ఎద్దుల కొండలరెడ్డి, బాణాల నారాయణరెడ్డి, కొండ జగన్ , బింగి శ్రీనివాస్, మహమూద్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మగ్గం , బాబా, రఫీ,బొల్లం లక్ష్మణ్, దేవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వికాస్, కౌశిక్, అశోక్ చారి, మల్లారెడ్డి , కమలాకర్, నరసింహ చారి, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కాలనీ అసోసియేషన్ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో కూచిపూడి నృత్య ప్రదర్శన





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( నిజం చెబుతాం ) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సులోచన కళాక్షేత్రం గురువు వేముల రాధికా శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు.పూర్వ రంగం, అంబపరకు, తాండవ నృత్యకారి, వినాయక కౌతం, మూషిక వాహన, స్వరజతి, చక్కని తల్లికి, తరంగం, దశావతారం, శివ పంచాక్షరీ, అన్ని మంత్రాలూ, అష్టపది, ప్రభుమ్ ప్రాణానాదం, , దశావతర మంగళం, జావళి, బ్రహ్మాంజలి, లలిత హారతి, తిల్లాన, నర్తన గణపతి మొదలైన అంశాలను రాధికా, విష్ణు, ఆధ్య, వంశిక, అనన్య, తారని, ఆరుషి, చార్విక, అక్షర, అవంతిక, అక్షిత, ప్రణవి, నివి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కేంద్రం కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతుల అనుకూల బడ్జెట్ ను ప్రవేశపెట్టాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో నిరసన**



భద్రాచలం ఫిబ్రవరి 1 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:కేంద్రప్రభుత్వంప్రవేశపెట్టనున్నే ంద్ర బడ్జెట్లో వ్యవసాయ కార్మికులు కార్మికులురైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ఆయా వర్గాలకు కేటాయింపులు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు.పార్లమెంటులో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ కార్మికులకు, రైతులకు,కార్మికులకు అనుకూలమైన ప్రతిపాదనలు చేయాలని కోరుతూ భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంక్షేమానికి ప్రత్యేక నిధి కేటాయించాలని,ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు పెంచాలని, రైతాంగానికి కనీసం మద్దతు ధర కల్పించే విధంగా చట్టం తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడుతూ సామాన్య ప్రజల జీవితాలను గాలి వదిలేస్తున్న కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో చావు దెబ్బ తగిలిందని ఈసారైనా ప్రజల ఆగ్రహాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా అనుకూలమైన బడ్జెట్ను ప్రవేశపెట్టాలని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నేరు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అజయ్ కుమార్, రాము మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ శంకర్ ను అభినందించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు...




భద్రాచలం ఫిబ్రవరి 1 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇటీవల ట్రాఫిక్ ఏఎస్ఐ,గా పదోన్నతి పొందిన శంకరును దిశ ప్రొడక్షన్ వెళ్ఫిపోయారు ఫౌండేషన్ సభ్యులు శనివారం శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ రక్షణ రంగంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఎటువంటి విశ్రాంతి లేకుండా 24 గంటలు 365 రోజులు సేవలందిస్తుంటారని అన్నారు. పోలీస్ శాఖలో అంచలంచెలుగా ఎదుగుతూ ఏఎస్ఐ స్థాయికి ఎదిగిన శంకర్ విధి నిర్వహణలో అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్నారని కొనియాడారు. భద్రాచలం అంటే ఏజెన్సీ కేంద్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో భద్రాచలం పోలీస్ శాఖ అభినందనీయంగా పనిచేస్తుందని ఇటువంటి పోలీస్ శాఖలో ఉన్న ప్రతి ఒక్కరిని గౌరవించడం స్వచ్ఛంద సంస్థల ప్రధాన బాధ్యత అని అన్నారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ఇలా ఆదేశానుసారం అనేక రకాల సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీ ఇటువంటి నిజాయితీ అధికారులను కూడా అభినందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై రావులపల్లి విమర్శ..



భద్రాచలం ఫిబ్రవరి 1 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకి గుండు సున్నా మిగిలిందని రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో 16 పార్లమెంటు స్థానాలు గెలిచి తెలంగాణ ప్రయోజనాలు కాపాడడం లో విఫలమయ్యానిప్రజలు నమ్మి జాతీయ పార్టీలకు పార్లమెంటులో పట్టం కడితే కనీసం పార్లమెంట్లో తెలంగాణ ప్రయోజనాల పట్ల మాట్లాడటం కూడా కరువైందని పూర్తిగా తెలంగాణ ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు.

# పోలవరం ఎత్తు పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయంతో భద్రాచలానికి ముంపు ప్రమాదం

**- సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**



భద్రాచలం ఫిబ్రవరి 1 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎత్తు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భద్రాచలం కు ముంపు ప్రమాదం పెరిగిందని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. గతంలో 39.28 మీటర్లు ఎత్తులో నీటి నిల్వ ఉండే విధంగా ఉన్న ప్రాజెక్టు డిజైన్ ను ప్రస్తుతం 41.15 మీటర్ల ఎత్తున నీటి నిల్వ ఉండే విధంగా ఆమోదం తెలిపిందని, దానికి అనుగుణంగా పోలవరం వ్యయం అంచనా పెంచిందని, ఇది భద్రాచలం ప్రాంతానికి ముంపు ప్రమాదం పెరిగే అవకాశం ఉందని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తక్షణమే రీ సర్వే చేయించాలని ఆయన పేర్కొన్నారు.

# ఆకుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు సన్మానం...



గండిపేట్, ఫిబ్రవరి 1 (నిజం చెపుతాం): రాష్ట్ర ప్రభుత్వం చే అవార్డు పొందిన గోల్కొండ తహసీల్దార్ అహల్యాకు రావడం గొప్ప విషయమని ఆకుల ఫౌండేషన్ కన్వీనర్ ఆకుల అశోక్ కుమార్ తెలిపారు. గోల్కొండ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అహల్య ను లంగర్ హౌస్ కు చెందిన ఆకుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడిన వారికి ప్రభుత్వం గుర్తిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ అవార్డు రావడంతో తహసిల్దార్ అహల్యాకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆకుల వనజ, ఆకుల చంద్రశేఖర్, ఆకుల ప్రదీప్ కుమార్, ఆకుల గోవర్ధన్, ఆకుల వెంకట్రావు, ఆకుల గోవింద్ సన్మానించిన వారిలో ఉన్నారు.

## బదిలీ పై వెళ్తున్న బ్యాంకు ఉద్యోగస్తుడు



కేశంపేట ఫిబ్రవరి 01 (నిజం చెబుతాం) కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా కెనరా బ్యాంకులో సేవలందిస్తూ ప్రజల మన్నన పొందుతూ మంచి ఉద్యోగస్తుడిగా పేరు తెచ్చుకున్న రాజు శనివారం విధులు ముగించుకుని హైదరాబాద్ లో అమీర్ పేట్ బ్రాంచ్ బదిలీ అయ్యాడు,సహ ఉద్యోగులు రాజు బదిలీపై మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిగా సకాలంలో విధులు అందించేవాడని బ్యాంక్ అధికారులు అన్నారు, అతి తక్కువ కాలంలో బ్యాంక్ కస్టమర్లకు మంచి సేవలు అందించారని అన్నారు, ఇకపై బదిలీగా వెళుతున్న బ్రాంచ్ లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని బ్యాంక్ అధికారులు రాజుకి సూచనలు ఇచ్చారు, తోటి బ్యాంకు ఉద్యోగస్తులతో ఆప్యాయంగా ఉండేవాడని అన్నారు, ఏది ఏమైనా రాజు బదిలీపై వెళ్లిపోవడం బాధాకరమని బ్యాంక్ అధికారులు అన్నారు, తోటి ఉద్యోగస్తులకు రాజు ధన్యవాదాలు తెలిపాడు,ఈ కార్యక్రమంలో మేనేజర్ లావణ్య నాయక్, హరీష్, కిషోర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ సునీతను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు




షాద్ నగర్ నిజం చెపుతాంఫిబ్రవరి 2 షాద్ నగర్ మున్సిపల్ నూతన కమిషనర్ సునితను షాద్ నగర్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో బబీఆర్ఎస్ సీనియర్ నాయకులు చీపిరి రవి యాదవ్, రఘునాథ్ యాదవ్, పిల్లి శేఖర్, బిక్షపతి తదితరులు శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు. పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆమెను కోరారు.

## బుగ్గోనిగూడ శివాలయం 2వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 1నందిగామ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామంలో కాశీ అన్నపూర్ణ సామెత విశ్వేశ్వర స్వామి దేవాలయ 2వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో షాద్ నగర్ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ ప్రజలతో కలిసి అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, నరప్పగూడ గ్రామ మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ , మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్ , గ్రామ ప్రజలు బుగ్గ సములయ్య , బుగ్గ శ్రవణ్, బుగ్గ నర్సింహా , మాజీ సిగిల్ విండో డైరెక్టర్ మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య , మంకల శ్రీశైలం , ఆవుల శివ , సములయ్యా ,తాజా మాజీ వార్డు సభ్యులు ఎంపీ భాస్కర్ గౌడ్ , గుండాల వేణుగోపాల్ , పబ్బే శ్రీశైలం , రవితేజ , లెంకపోతుల రవి గౌడ్ , నందిగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి , మరియు నాయకులు , గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శిగా ఆలు రాణి



శేరిలింగంపల్లి, ఫిబవరి 01 ( నిజం చెపుతాం ) : – తెలంగాణ స్టేట్ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సమక్షంలో గాంధీభవన్ లో రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చేతులమీదుగాకాంగ్రెస్ పార్టీ తరపున మహిళ కార్యదర్శి గా ఆలు రాణి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి ఆలు రాణి మాట్లాడుతూ... నాకు ఇంతటి గొప్ప అవకాశం ఇచ్చినటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు నాకు పదవీ రావడానికి సహకరించిన తెలంగాణ స్టేట్ మహిళా అధ్యక్షురాలు రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత కి ధన్యవాదాలు మహిళా కాంగ్రెస్ సంస్థను మరింత బలోపేతం చేయడానికి మరింత చైతన్యవంతం చేయడానికినవంతుకృషి చేస్తాననని తెలియజేస్తున్నాను అలాగే నాతోటి సహచరులకి ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలియ జేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళలు, కార్యకర్తలుభారీసంఖ్యలో పాల్గొన్నారు.



# మాడ్గుల చెరువు నుంచి ఎర్ర మట్టి,ఫిల్టర్ ఇసుక అక్రమ రవాణా



- కారంపొడి ఫ్యాక్టరీ నిర్మాణానికి తరలింపు...
- రాత్రి వేళలో భారీ ఎత్తున తరలిస్తు ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నఅక్రమార్కులు..
- పెట్రోలింగ్ పోలీసుల కనుసన్నలలోనే అక్రమ రవాణా జరుగుతుందన్న స్థానికులు. ..
- జిల్లా అధికారులు ఈ అక్రమ దందాకు చెక్ పెట్టాలంటున్న నాయకులు.. .

మాడ్గుల ఫిబ్రవరి 01(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలో అక్రమ వ్యాపారాలకు కొదవ లేకుండా పోయిందని దీన్ని అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రాత్రివేళ పెట్రోలింగ్ నిర్వహించే పోలీస్ వ్యవస్థ అక్రమార్కులకు అండగా ఉండటం వల్ల రాత్రి వేళలో ఫిల్టర్ ఇసుక,ఎర్ర మట్టి తరలింపు యదేచ్చగా నడుస్తుందని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.మాడ్గుల మండలంలోని ఫకీర తండా గ్రామపంచాయతీ పరిధిలో మాడ్గుల నుండి ఆమనగల్ వెళ్లేదారిలో పెద్ద వాగు గేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న కారంపొడి ఫ్యాక్టరీ అవసరమైన ఎర్రమట్టి, కృత్రిమ ఇసుక రాత్రి వేళలో అక్రమార్కుల అండదండలతో సమీపంలో ఉన్న మాడ్గుల చెరువు తరలిస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారని రైతన్నలు, గ్రామస్తులు వాపోతున్నారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఎర్రమట్టి భారీ ఎత్తున డంపు చేసి ఉండగా కృత్రిమ ఇసుక తయారు చేసేవారు ఎవరికీ అనుమానం రాకుండ అవసరం మేరకే చెరువులో ఇసుకను తయారుచేసి కంపెనీ వారికి సరఫరా చేయడం వారి అక్రమ దందాకు నిదర్శనం.మాడ్గుల మండలంలోని ఇతర గ్రామాలలో అక్రమంగా ఇసుక తరలించిన, ఎర్ర మట్టి నల్ల మట్టిని తరలిస్తుంటే పోలీసులు వాటిని పట్టుకుని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్న సంఘటనలు జరుగుతుండగా మాడ్గుల గ్రామంలో మాత్రం తాసిల్దార్ కార్యాలయం పక్క నుంచి పోలీస్ స్టేషన్ ముందరి నుంచి ఎర్ర మట్టిని తరలించే వారిపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు మాడ్గుల మండల కేంద్రంలో జరుగుతున్న అక్రమ దందాలో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా చెరువు నుంచి ఎర్రమట్టిని,యంత్రాల ద్వారా కృత్రిమ ఇసుకను తయారుచేసి నిర్మాణం జరుగుతున్న కారంపొడి ఫ్యాక్టరీ కి తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయడంతో పాటు అనుమతులు లేకుండా డంపింగ్ చేస్తున్న యాజమాన్యంపై రాత్రి వేళలో జరుగుతున్న దందాకు తోడ్పాటిస్తున్న పెట్రోలింగ్ పోలీసులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కార్మిక సంక్షేమ కార్యాలయలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

**- యల్క సోమయ్య గౌడ్.**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 1 నిజం చెపుతాం న్యూస్ పెండింగ్ క్లైముల పరిష్కారం కోసం చెప్పులు అరిగేలా కార్మిక సంక్షేమ కార్యాలయాల చుట్టూ భవన నిర్మాణ కార్మికులు తిరుగుతున్న ప్రభుత్వాధికారులు స్పందించడం లేదని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. స్థానిక శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశం లో వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో రెండు కార్యాలయాలు ఉంటే ఏ ఒక్క కార్యాలయంలో రెగ్యులర్ అధికారులు లేక ఇన్చార్జిలని నియమించడంతో ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు తెలియని అయోమయంలో కార్మికులు పెండింగ్ క్లైమేల కొరకు కొత్త కార్డు దరఖాస్తు కొరకు రెన్యువల్ కార్డులో పేరు నమోదు కొరకు రోజుల తరబడి తిరుగుతున్న పరిస్థితి జిల్లాలో ఉందని తక్షణమే ఉన్నత అధికారులు దృష్టి సారించి ఖాళీగా ఉన్న ఏసీఎల్ ఏ ఎల్ ఓ జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న లేబర్ కోడ్ వల్ల కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు చేయవలసిన ప్రమాదం ముంచి ఉందని కార్మికులు లేబర్ కోడుల రద్దుకై ఉద్యమించటం కొరకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు తమ్మిశెట్టి రాములు జిల్లా కమిటీ సభ్యులు ఉపతల వెంకన్న పల్లపు రామకృష్ణ ఉప్పతల్ల నరేష్ మండల ప్రధాన కార్యదర్శి



షేక్ ముస్తఫా పట్టణ అధ్యక్షులు శీలం వేణు కోశాధికారి కంచుపాటి రాంబాబు నకరికంటి అంజయ్య ములకలపల్లి పద్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం శ్రీఆంజనేయ స్వామి కి అభిషేక కార్యక్రమం

హుజూర్ నగర్ ఫిబ్రవరి 1 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి అర్చకులు అలహరి నర్సింహాచార్యులు స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి అరటి పండ్లను పులిహోర ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు ,ఈవో టీవి చలపతి గురునాథం, హణమంతరావు, కామిశెట్టి సీతారావమ్మ, జగన్నాథం నాగరాజు భక్తులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## యూనియన్ పేరుతో డ్యూటీకి డుమ్మా కొడుతున్న హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్

సూర్యాపేట ప్రతినిధి, నిజం చెపుతాం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా త్రిపురవరం.యన్.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనంతగిరి మండలం కోదాడ డివిజన్ సూర్యాపేట జిల్లా లో పనిచేస్తున్న మండన్ సుదర్శన్ సింగ్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మెడికల్ ఆఫీసర్ కి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సెలవు పెట్టకుండా , కనీసం అటెండెన్స్ రిజిస్టర్లో సంతకం చేయటానికి కూడా ఇష్టపడని పడటం లేదు. డిఎమ్ హెచ్ఓ డాక్టర్ కోటా చలం తనిఖీలకు వెళ్ళినప్పుడు కూడా విధులకు గైర్హాజర్ అయ్యాడని కలెక్టర్ సమాచారం ఇవ్వగా కలెక్టర్ పూర్తి నివేదిక తెప్పించుకొని విచారణ జరిపించి సస్పెండ్ చేసినట్టు సమాచారం

## భారత యువజన సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( నిజం చెబుతాం )భారత యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3: 30 నిమిషాలకు ఉప్పల్ ప్రెస్ క్లబ్ నందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడమైనది సంఘం కన్వీనర్లు మేకల శివారెడ్డి దుబ్బ నరసింహారెడ్డి ఇన్చార్జి అధ్యక్షులు బజారు అర్జున్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఐలేష్ కోశాధికారి శ్రావణ్ ముదిరాజ్ వారు మాట్లాడుతూ సంఘం కన్వీనర్లు గ్రామ పెద్ద మనుషులు కమిటీ సభ్యులు సంఘ సభ్యులు జనరల్ బాడీ మీటింగ్ పెట్టి ఇన్చార్జి అధ్యక్షులుగా బజారు అర్జున్ గౌడ్ ను ప్రధాన కార్యదర్శిగా లింగాల ఐలేష్ కోశాధికారిగా శ్రవణ్ ముదిరాజ్ లను బాధ్యతలు అప్పగించడం జరిగింది, సంఘం ఖాళీ స్థలంలో ఒక వ్యక్తి నాది ఈ స్థలం అంటూ తొమ్మిది వందల గజాలు కోర్టు నుంచి నోటీసు పంపించడం జరిగింది ఇట్టి విషయమే కోర్టుకు తిరుగుతుండడం జరుగుతుంది అంతలోనే రోడ్డు వైటింగ్ లో సంఘ భవనం దాదాపు 220 గజాల స్థలము మరియు భవనము డిమాలిష్ చేయడం జరిగింది . దేనికి సంబంధించి కాంప్లికేషన్ క్లియర్ కావడం దాన్ని కొందరు వ్యక్తులు పని కట్టుకొని క్లబ్ కి రాకుండారిపబ్లిక్ డే ను ఆపివేయడం జరిగింది, ఇట్టి విషయంపై కూడా ఇప్పుడు ఇన్చార్జి కమిటీ కోర్టుకు ఎమ్మార్వో కలెక్టర్ ఆఫీస్ తిరిగి చెక్ చేయడం జరిగినది ఇప్పుడు మన గాంధీ విగ్రహము రోడ్ వైడింగ్ లో భాగంగా మున్సిపల్ సిబ్బంది సంఘముకు గ్రామ పెద్దలకు ఎటువంటి సూచన ఇవ్వకుండా తీసివేయడం జరిగినది సంఘం పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో చర్చ చేయడం ధర్నాలు చేయడంతో ఎమ్మార్వో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ వచ్చి సారీ చెప్పడం జరిగినది మళ్ళి కొత్త గాంధీ విగ్రహం పెట్టిస్తామని చెప్పారు పెట్టించడం జరిగినది అని తెలియజేశారు

## ముగిసిన ఊరుకోండపేట అభయుడి బ్రహ్మోత్సవాలు

ఉర్కొండ:ఫిబ్రవరి1 నిజం చెబుదాం అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఊరుకొండపేట అభయుడి బ్రహ్మోత్సవాలు వారం రోజులపాటు జరిగి శనివారం నాడు ముగిసాయి. మండల పరిధిలోని ఉరుకొండ పేట గ్రామ శివారులో వెలసిన శ్రీ పబ్బతాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు జనవరి 25 శనివారం నాడు అంగరంగ వైభవంగా ప్రారంభమై ఫిబ్రవరి 1 శనివారం నాడు చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తుల దేవాలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం దేవాలయ పాలకమండలి ఛైర్మెన్ సత్యనారాయణ రెడ్డి, సభ్యుల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో, భజన పాటలతో స్వామివారి మూల విరాట్ ని పల్లకి సేవలో ఊరేగిస్తూ సిద్ధి వినాయక దేవాలయం వద్ద ఉన్న కోనేరులో స్వామివారి మూలవిరాట్ ను చక్రస్నానం నిర్వహించి తొలి పూజ సిద్ధి వినాయక మండపం వద్ద నిర్వహించి అనంతరం దేవాలయంలో స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి మూలా విరాట్ ను గ్రామ ప్రజల మరియు భక్తుల మధ్య పల్లకిలో ఊరుకొండ పేట గ్రామంలో పురవీధుల గుండా ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో ఆడపడుచులతో మంగళహారతులతో స్వామివారిని అర్చకులు సిరివెల్లి దత్తాత్రేయ శర్మ, శ్రీను శర్మ ఇంటికి తీసుకెళ్లడంతో అభయుడి బ్రహ్మోత్సవాలు ముగిసాయి.



ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,కమిటీ సభ్యులు గోపినాయక్,బొందయ్య గౌడ్, వెంకటయ్య,వత్యనాయక్, బంగారయ్య,మల్లేష్ యాదవ్, రమేష్,ఆంజనేయులు,వెంకటయ్య, నాయకులు మనోహర్ రెడ్డి,రమేష్ నాయక్, శ్రీనివాసులు, చంద్రశేఖర్ గౌడ్, దేవాలయ ఈఓ సత్య చంద్రారెడ్డి, అధికారులు మారుతీరావు,వరలక్ష్మి అర్చకులు దత్తాత్రేయ శర్మ, శ్రీను శర్మ, ప్రవీణ్, మహేష్, రాఘవేందర్, లక్ష్మీకాంత్, సిబ్బంది శ్రీశైలం, మహేష్, అభి భక్తులు తదితరులు పాల్గొన్నారు.